

APTEL/26/A4813

# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త




సంపుటి : 01 సంచిక :77 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజీలు : 08, వెల రూ. 2రూ/ గురువారం - 24 - సెప్టెంబర్ - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## తీవ్ర వాయుగుండం.. సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష


2లో

శ్రీకాకుళం నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా వరకు ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

గోదావరి పరివాహక ప్రాంతాల్లోనూ భారీ వర్షాలకు అవకాశం ఉంది

కలెక్టర్లు, క్షేత్రస్థాయి అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలి

## రేవంత్ రెడ్డికి నెల రోజుల డెడ్ లైన్ విధించిన కవిత


2లో

- ఆదిలాబాద్ రిమ్స్ ప్రమాదానికి ప్రభుత్వమే కారణమన్న కవిత
- ఐదుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోతే రేవంత్ కు పరామర్శించే సమయం కూడా లేకపోయిందని మండిపాటు



## స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి ప్రభుత్వం సన్నద్ధంగా ఉంది

- అక్టోబర్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు.. కూటమి క్లీన్ స్వీప్ చేయాలి: మంత్రుల భేటీలో నారా లోకేశ్
- ఎన్నికలు జరగవనే అపోహలు ఎవరికీ వద్దని వ్యాఖ్య
- ఉపాధ్యాయులపై దాడి చేసిన వారు పరారయ్యారని ఎద్దేవా

## 'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం': ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ ఫైర్


2లో

- 'సర్' వివాదం నేపథ్యంలో ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
- 'ఓటు చోరీ' రాజ్యాంగంపై దాడి అని వ్యాఖ్య
- ఇద్దరు ఈసీల అభ్యంతరాలపై మీడియాలో కథనం నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు
- 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తమైనట్లు కథనం
- ఎలాంటి అధికారిక భిన్నాభిప్రాయం లేదని ఈసీ స్పష్టీకరణ

# రాయలసీమకు లక్ష కోట్ల వరం.. అక్టోబర్ 2న హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన

### లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో ఆరు జిల్లాల్లో ప్రాజెక్టు అమలు

- నిర్మలా సీతారామన్‌తో కలిసి ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- రిలయన్స్ ఏర్పాటు చేయనున్న అగ్రికల్చర్ స్కూల్‌కు కూడా అంకురార్పణ
- వరుస కార్యక్రమాలతో ఐదు రోజుల పాటు సీఎం చంద్రబాబు బిజీ బిజీ



అమరావతి: దశాబ్దాలుగా కరవుతో అల్లాడుతున్న రాయలసీమ రూపురేఖలను మార్చే బృహత్తర ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో సుమారు లక్ష కోట్ల రూపాయల భారీ ప్రాజెక్టుకు అంకురార్పణ జరగనుంది. అక్టోబర్ 2వ తేదీన మదనపల్లెలో జరిగే కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమం ద్వారా సీమ రైతాంగ భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర ప్రభుత్వ 'పూర్వోదయ' పథకం కింద ఈ రాయలసీమ మిగతా 2 లో


2లో

## రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది: జూరాల నీటి విడుదలపై కేటీఆర్

జూరాల కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం

పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అన్న కేటీఆర్

రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం దిగొచ్చిందని వ్యాఖ్య

# విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే మార్పు

### దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

ప్రభుత్వ పథకాల్లో ఎస్సీ, ఎస్టీలకే పెద్దపీట

అట్రాసిటీస్ బాధితులకు సత్వర న్యాయం

ఉన్నత స్థాయి కమిటీ సమీక్షలో ముఖ్యమంత్రి



హైదరాబాద్: విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై అణచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా మిగతా 2 లో

## 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత రాష్ట్రాలకు కొత్త ఇంచార్జ్‌లను నియమించిన బీజేపీ అధిష్ఠానం

### ఏపీ బీజేపీ ఇంచార్జ్‌గా అర్విండ్ భదౌరియా
### తెలంగాణ ఇంచార్జ్‌గా సునీల్ భన్సల్



ఢిల్లీ: రాబోయే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో విజయమే ఏకైక లక్ష్యంగా బీజేపీ అధినాయకత్వం పార్టీ సంస్థాగత యంత్రాంగాన్ని భారీగా ప్రక్షాళన చేసింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త ఇంచార్జ్‌లు, సహ-ఇంచార్జ్‌ల జాబితాను మిగతా 2 లో


2లో

## ఉత్తరాంధ్ర వైపు వేగంగా కదులుతున్న తీవ్ర వాయుగుండం.. ఈ రాత్రికి తీరం దాటే అవకాశం

- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం
- ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా తీరం వైపు వేగంగా పయనం
- ఈ రాత్రికి కళింగపట్నం సమీపంలో తీరం దాటే అవకాశం
- విశాఖపట్నం, గోపాల్‌పూర్ మధ్య తీరం దాటనుందని అంచనా
- తీర ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తం

# స్థానిక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేద్దాం

### సాధారణ ఎన్నికల్లో రాష్ట్రం కోసం, ప్రజల కోసం త్యాగం చేశాం

- పొత్తు ధర్మం పాటిస్తూనే గెలిచే స్థానాలన్నింటా పోటీ
- కార్యకర్తలు, నాయకుల నిర్ణయం మేరకే ముందుకు: పవన్‌కల్యాణ్



అమరావతి: 'సాధారణ ఎన్నికలు ప్రజల కోసం..స్థానిక ఎన్నికలు పార్టీ బలోపేతం కోసం.. ఆత్మాభిమానం తగ్గని రీతిలోనే జనసేన పోటీ చేస్తుంది. కూటమి ధర్మాన్ని పాటిస్తాం. అన్ని చోట్లా పొత్తులతోనే పోటీ చేస్తాం. అవసరమైతే మిత్రధర్మం పాటిస్తూనే పార్టీ బలంగా ఉందని కార్యకర్తలు నమ్మిన చోట పోటీకి దిగుతాం' అని ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. కాకినాడలో మంగళవారం జనసేన పార్టీ రాష్ట్ర స్థాయి మిగతా 2 లో

## ఇది ఎల్ నినో కాదు.. కాంగ్-నినో: రాష్ట్రంలో కరెంట్ కోతలపై కేటీఆర్


2లో

- రాష్ట్రంలో కరెంట్ కోతలకు 'కాంగ్-నినో' కారణమన్న కేటీఆర్
- కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయిందంటూ ప్రభుత్వానికి చురక
- సింగరేణి నుంచి 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆరోపణ
- జెన్‌కో వద్ద బొగ్గు నిల్వలు లేవని, థర్మల్ ప్లాంట్లు మూసేశారని విమర్శ
- రైతులకు 24 గంటల విద్యుత్ హామీని నెరవేర్చాలని డిమాండ్

## ఉత్తరాంధ్ర వైపు వేగంగా కదులుతున్న తీవ్ర వాయుగుండం.. ఈ రాత్రికి తీరం దాటే అవకాశం

ఢిల్లీ: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తరాంధ్ర తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది. పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ వాయుగుండం, రాగల కొన్ని గంటల్లో తీరాన్ని తాకనుంది. బుధవారం రాత్రి ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ పరిణామంతో కోస్తా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రస్తుతం ఈ వాయుగుండం గత ఆరు గంటలుగా గంటకు 5 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా కదులుతోంది. ఇది కళింగపట్నానికి ఆగ్నేయంగా 50 కిలోమీటర్ల దూరంలో, విశాఖపట్నానికి 120 కిలోమీటర్ల దూరంలో, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 150 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. పూరీకి ఇది 250 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్టు అధికారులు తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ వాయుగుండం పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణించి, ఈ రోజు రాత్రి 8:30 నుంచి 11:30 గంటల మధ్య విశాఖపట్నం - గోపాల్‌పూర్ మధ్య తీరం దాటనుంది. ముఖ్యంగా కళింగపట్నానికి అత్యంత సమీపంలో ఇది భూభాగాన్ని తాకుతుందని అధికారులు స్పష్టం చేశారు. తీరం దాటే సమయంలో కూడా ఇది తీవ్ర వాయుగుండంగానే కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాలోని తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బలమైన ఈదురు గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని హెచ్చరించారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లవద్దని, తీర ప్రాంత ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు జారీ చేశారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కూడా సిద్ధం చేశారు.

### 'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం'

## ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ ఫైర్

ఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై వివాదం కొనసాగుతున్న వేళ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘం అధికారులు చేస్తున్నది తప్పని వ్యాఖ్యానిస్తూ.. 'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం' అంటూ హెచ్చరించారు. 'ఓటు చోరీ' భారత ప్రజల పట్ల నేరమని, రాజ్యాంగంపై నేరుగా దాడి చేయడమేనని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఓ వీడియోను కూడా రాహుల్ గాంధీ పంచుకున్నారు. "ఎన్నికల సంఘానికి, ఎన్నికల అధికారులకు స్పష్టంగా చెబుతున్నా.. మీరు చేస్తున్నది తప్పు. ఇది దేశద్రోహం. సమయం వస్తుంది. మిమ్మల్ని పట్టుకుంటాం. తప్పించుకోలేరు" అని అందులో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు కారణమైన వివాదం ఓ పత్రిక ప్రచురించిన పరిశోధనాత్మక కథనంతో మొదలైంది. పది నెలల వ్యవధిలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలు నిర్ణయాలపై కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఆ కథనం పేర్కొంది. కొత్త ఓటర్ల చేర్పు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటర్ల డేటాబేస్ నిర్వహణ వంటి అంశాలు అందులో ఉన్నట్లు తెలిపింది. అయితే ఈ కథనాన్ని ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఇద్దరు కమిషనర్లు కొన్ని అంశాలపై అభిప్రాయాలు, సూచనలు మాత్రమే చేశారని.. అధికారికంగా ఎలాంటి భిన్నాభిప్రాయం నమోదు కాలేదని ఈసీ వర్గాలు తెలిపాయి. 'సర్' సహా అన్ని నిర్ణయాలు ముగ్గురు కమిషనర్ల ఆమోదంతో ఏకగ్రీవంగానే తీసుకున్నట్లు స్పష్టం చేశాయి. మరోవైపు కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం కూడా ఈ వ్యవహారంపై స్పందించారు. ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ పార్లమెంటరీ కమిటీ సమీక్షించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న 'సర్' ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి ప్రభుత్వం సన్నద్ధంగా ఉంది

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయవాడలో పలువురు మంత్రులతో నిర్వహించిన ప్రత్యేక బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ నెలలోనే స్థానిక ఎన్నికలు జరుగుతాయని... ఎన్నికలు జరగవనే ఎలాంటి అపోహలు ఎవరికీ వద్దని ఈ సందర్భంగా కూటమి శ్రేణులకు ఆయన స్పష్టతనిచ్చారు. న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా వేగంగా పరిష్కరించుకుని, అన్ని స్థానాల్లో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. స్థానిక పోరులో కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రజాప్రతినిధులు, నాయకులు సన్నద్ధం కావాలని, సీట్ల అంశంపై కూటమి సమన్వయ కమిటీ, అధిష్ఠానం తగిన నిర్ణయం తీసుకుంటాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కుంభకోణాలు ఒక్కొక్కటిగా ఆధారాలతో బయటకు వస్తుండటంతో, ప్రజల దృష్టిని మళ్లించేందుకు 'గొడ్డలి పార్టీ' నిరుద్యోగులకు ఎంతో మేలు చేసిన మెగా డీఎస్సీపై నిందలు వేస్తోందని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ శాప్ కార్యాలయం వద్ద క్రీడా కోటా ఉపాధ్యాయులపై గూండాలతో దాడులు చేయించి మీసాలు మెలేసిన వారు, పోలీసులు చట్టప్రకారం కేసులు నమోదు చేయగానే పరారయ్యారని ఎద్దేవా చేశారు. గురువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటం శుభపరిణామమని వ్యాఖ్యానించిన మంత్రి లోకేశ్... వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు. జలాశయాలను పూర్తిస్థాయిలో నింపుకోవడానికి ఈ వర్షాలు ఎంతో అనుకూలిస్తాయని పేర్కొన్నారు.

### రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది

## జూరాల నీటి విడుదలపై కేటీఆర్

హైదరాబాద్: జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. "పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప" అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ... తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన పాలమూరు అన్నదాతల పోరాట పటిమ గొప్పదని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. కాలువలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్న విపత్కర పరిస్థితుల్లో రైతులు చేసిన సమరశీల పోరాటం అత్యంత స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వాన్ని రైతులు ముల్లుగర్రతో తట్టి నిద్రలేపి, నీటిని విడుదల చేసేలా పరుగులు పెట్టించారని కేటీఆర్ ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ నిర్బంధాలను సైతం ఎదుర్కొని రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించడం, తెలంగాణ ప్రజల కనీస అవసరాలను తీర్చేలా ఈ ప్రభుత్వాన్ని పరుగులు పెట్టించడమే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు. రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చి నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

### కేంద్ర ఎన్నికల సంఘంలో విభేదాలు?

## క్లారిటీ ఇచ్చిన అధికారులు..!

ఢిల్లీ: ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సహా ఎన్నికల సంఘం తీసుకున్న అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవంగానే జరిగాయని ఈసీ స్పష్టం చేసింది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పలు నిర్ణయాలపై రికార్డులో అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ వచ్చిన వార్తలను తోసిపుచ్చింది. ఇద్దరు కమిషనర్లు కొన్ని అంశాలపై తమ అభిప్రాయాలను మాత్రమే వెల్లడించారని, వాటిని కమిషన్ పరిశీలించిందని పేర్కొంది. ఇటీవల 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం.. గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలు నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారని పేర్కొంది. తమకు సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకోవడం, ఓటర్ల పేర్ల చేర్పు, తొలగింపు వంటి అంశాలపై వారు అభ్యంతరాలు తెలిపినట్లు కథనం పేర్కొంది. ఎన్నికల సంఘం మాత్రం ఈ వాదనలను ఖండించింది. ఈసీ వర్గాల ప్రకారం.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదంతోనే నిర్ణయాలు తీసుకున్నారు. కమిషన్ తీసుకున్న నిర్ణయాలపై ముగ్గురి సంతకాలు ఉంటాయని తెలిపింది. కమిషనర్ల మధ్య అభిప్రాయ భేదాలు ఉంటే మెజారిటీ నిర్ణయం అమల్లోకి వస్తుందని నిబంధనలు చెబుతున్నాయి. అయితే 'సర్' సహా అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగానే జరిగాయని ఈసీ స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఈసీ వివరణ ప్రాధాన్యం సంతరించుకుంది. 'సర్' వల్ల కొందరి ఓటర్ల పేర్లు జాబితా నుంచి గల్లంతయ్యే అవకాశం ఉందంటూ ప్రతిపక్ష నేతలు గతంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల జాబితా కచ్చితత్వం, సమగ్రతను నిర్ధారించేందుకే ఈ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ చెబుతోంది.

## తీవ్ర వాయుగుండం.. సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష

అమరావతి: రాష్ట్రానికి తీవ్ర వాయుగుండం ముప్పు పొంచి ఉండటంతో ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలపై అత్యవసర సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళం-కవిటి మధ్య తీవ్ర వాయుగుండం తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 85 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. శ్రీకాకుళం నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా వరకు ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు, గోదావరి పరివాహక ప్రాంతాల్లోనూ భారీ వర్షాలకు అవకాశం ఉందన్నారు. కలెక్టర్లు, క్షేత్రస్థాయి అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి నదులు, వాగులు, వంకల్లో ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలని చంద్రబాబు ఆదేశించారు. సీఎస్, డీజీపీతో పాటు మంత్రులు, వివిధ శాఖల అధికారులతో పరిస్థితిని సమీక్షించిన సీఎం.. రిజర్వాయర్లలో నీటి నిల్వలకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని దిశానిర్దేశం చేశారు. 261 మండలాల్లో వర్షాలపై ప్రత్యేక అంచనాలు ఉన్నందున 24, 25 తేదీల్లోనూ అప్రమత్తత కొనసాగించాలని సూచించారు.

# విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే మార్పు

మొదటి పేజి తరువాయి

రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం-1989 అమలుపై ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో మంగళవారం రాష్ట్రస్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయస్థానాల్లో విచారణ, బాధితులకు ఆర్థిక సహాయం, పునరావాస చర్యలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులతో కలిసి సీఎం సమీక్షించారు. కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరుతోపాటు.. చట్టంపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 'ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం' అమలుపై 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్రస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ ఏర్పడ్డాక... సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

బాధితులకు సత్వరమే నష్టపరిహారం

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసులు గత ఐదేళ్లలో తగ్గుముఖం పట్టాయని అధికారులు వివరించారు. కొన్ని జిల్లాల్లో, ప్రధానంగా 73 గ్రామాల్లో ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని నివేదించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "కేసులు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో పోలీసు విభాగం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలి. బాధితులకు నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలి. బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలి. మానవీయ కోణంలో స్పందించి.. సకాలంలో సహాయం, పునరావాసం అందేలా చూడాలి" అని ఆదేశించారు. ఇటీవల షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడలో నర్సుపై హత్యాచారం కేసులను సీఎం ప్రస్తావించి.. బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం చేయాలని అధికారులకు నిర్దేశించారు.

జనాభా దామాషా ప్రకారం నిధులు

"దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రతీ పథకం, కార్యక్రమంలో వారికి తగినంత ప్రాధాన్యమిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నాం. రాష్ట్రంలో ఎస్సీ జనాభా దాదాపు 16% ఉంటే.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో 31% మంది ఎస్సీలే. ఎస్టీల జనాభా 10% ఉంటే.. వారికి 17% ఇళ్లను మంజూరు చేశాం. 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు అల్పాహారం అందిస్తున్నాం. 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. దీనివల్ల దళితులు, గిరిజనులు, ఆదివాసీలు సహా పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనం అందుతోంది. చదువు ఒక్కటే జీవితాలను మారుస్తుంది. సమాజంలో అసమానతలకు, అణచివేత వంటి రుగ్మతలకు విద్యతోనే శాశ్వత పరిష్కారం లభిస్తుంది. పిల్లలను చదువుతో పాటు క్రీడలవైపు ప్రోత్సహించాలి" అని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళీ నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్‌బాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### గుణాత్మక మార్పే లక్ష్యం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

ఆత్మగౌరవం, సమానత్వం, విద్య, ఉపాధి, సంక్షేమం ద్వారా దళిత, గిరిజన వర్గాల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం-1989 అమలుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష అనంతరం మంగళవారం సచివాలయంలో మంత్రి లక్ష్మణ్ విలేకరులతో మాట్లాడుతూ... "తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారిగా రాష్ట్రస్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం.. ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ సమావేశాన్ని ఎందుకు నిర్వహించలేదు? దళిత వర్గాలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు జరిగినా.. గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇటీవల స్పీకర్‌ను అవమానించిన ఘటనపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు స్పందించకపోవడం దురదృష్టకరం. భారాసలోని దళిత నాయకులు కూడా స్పందించకపోవడం శోచనీయం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లకు నిధుల కొరత లేకుండా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది" అని పేర్కొన్నారు.

## రాయలసీమకు లక్ష కోట్ల వరం.. అక్టోబర్ 2న హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి

రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో సుమారు లక్ష కోట్ల రూపాయల భారీ ప్రాజెక్టుకు అంకురార్పణ జరగనుంది. అక్టోబర్ 2వ తేదీన మదనపల్లెలో జరిగే కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమం ద్వారా సీమ రైతాంగ భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర ప్రభుత్వ 'పూర్వోదయ' పథకం కింద ఈ రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుకు రూ.40 వేల కోట్లు అందనుండగా, మరో రూ.60 వేల కోట్లను ప్రైవేటు పెట్టుబడుల ద్వారా సమీకరించనున్నారు. రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ఒకవైపు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నీరందిస్తూనే, మరోవైపు ఉద్యానవన పంటలను ప్రోత్సహించడం ద్వారా ఈ ప్రాంతాల్లో సంపద సృష్టించి, రైతుల ఆదాయాన్ని పెంచడమే ఈ హబ్ ప్రధాన ఉద్దేశం. ఇదే కార్యక్రమంలో భాగంగా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'కు కూడా శంకుస్థాపన చేయనున్నారు. వ్యవసాయ రంగంలో అత్యున్నత ప్రమాణాలతో ఈ సంస్థను ఏర్పాటు చేస్తున్నారు.

వరుస కార్యక్రమాలతో సీఎం బిజీ

ఈ నెల 29వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సీఎం చంద్రబాబు పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటూ తీరిక లేకుండా గడపనున్నారు. సెప్టెంబర్ 29: ఉదయం విజయవాడలో జరిగే ఇస్రూ కర్మయోగి మిషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం నెల్లూరు జిల్లా ఉదయగిరిలో నిర్వహించే 'పల్లె పండుగ'కు హాజరవుతారు.

సెప్టెంబర్ 30: విజయవాడలో 24 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

అక్టోబర్ 1: రాష్ట్రవ్యాప్తంగా జరిగే 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా పింఛన్ల పంపిణీలో పాల్గొంటారు.

అక్టోబర్ 2: గాంధీ జయంతి సందర్భంగా ఉదయం మదనపల్లెలో హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, అనంతరం విజయవాడలో జరిగే 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొంటారు.

అక్టోబర్ 3: విజయవాడలో జరిగే పాన్ ఐఐటీ సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ వరుస కార్యక్రమాలతో సీఎం ఐదు రోజుల పాటు ప్రజలతో మమేకం కానున్నారు.

### 'ఏఐ'కి కొత్త పేరు పెట్టిన ట్రంప్..

## ఇక నుంచి అలాగే పిలవాలట!

ఢిల్లీ: కృత్రిమ మేధస్సు (ఏఐ)కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త పేరు పెట్టారు. ఇకపై 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'కు బదులుగా 'సూపర్ ఇంటెలిజెన్స్' (ఎస్ఐ) అనే పదాన్ని వాడాలని నిర్ణయించారు. 'ఆర్టిఫిషియల్' అంటే నకిలీ అన్న భావన వస్తోందని.. ఈ సాంకేతికత నిజమైనదే కాబట్టి ఆ పేరు సరైంది కాదని ట్రంప్ అన్నారు. న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఇకపై అమెరికా ప్రభుత్వ పత్రాల్లో 'సూపర్ ఇంటెలిజెన్స్' అనే పదమే కనిపిస్తుందని చెప్పారు. ఇతర దేశాలు కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఏఐపై ప్రపంచవ్యాప్తంగా నియంత్రణ తీసుకురావాలన్న ప్రయత్నాలను ట్రంప్ వ్యతిరేకించారు. సాంకేతికత అభివృద్ధిని అడ్డుకునే అంతర్జాతీయ వ్యవస్థను అమెరికా అంగీకరించబోదని స్పష్టం చేశారు. అయితే ఏఐతో కొత్త సవాళ్లు వస్తాయని చెప్పారు. అవసరమైనప్పుడు న్యాయశాఖ, చట్టాన్ని అమలు చేసే ఇతర సంస్థలు చర్యలు తీసుకుంటాయని తెలిపారు. అత్యాధునిక ఏఐ, రోబోలు మానవాళికి పెను ముప్పుగా మారొచ్చన్న హెచ్చరికలను ట్రంప్ కొట్టిపారేశారు. ఏఐ భవిష్యత్తులో పారిశ్రామిక విప్లవం, ఇంటర్నెట్ కంటే పెద్ద మార్పు తీసుకురావచ్చని అన్నారు. ఈ సాంకేతికత అభివృద్ధిని అడ్డుకునే చర్యలు తీసుకోబోమని చెప్పారు. ఏఐలో ఏ దేశం ముందుంటే దానిదే ప్రపంచంలో పైచేయి అవుతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా ప్రస్తుతం చైనా కంటే చాలా ముందుందని అన్నారు. ఈ ఆధిక్యాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అయితే 'సూపర్ ఇంటెలిజెన్స్' అనే పేరును అన్ని ఏఐ వ్యవస్థలకు వాడతారా? అత్యాధునిక మోడళ్లకు మాత్రమే పరిమితం చేస్తారా? అన్నది ట్రంప్ స్పష్టంగా చెప్పలేదు. ప్రభుత్వ శాఖల్లో ఈ మార్పు ఎలా అమలవుతుందన్నదానిపైనా వివరాలు వెల్లడించలేదు.

## రేవంత్ రెడ్డికి నెల రోజుల డెడ్ లైన్ విధించిన కవిత

హైదరాబాద్: ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ లో చోటుచేసుకున్న ఏసీ పేలుడు ఘోర ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, ఈ ఘటనలో ఐదుగురు పసికందులు మరణించడం అత్యంత ఆవేదన కలిగిస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడి ఆదిలాబాద్‌లోని సురక్ష చిల్డ్రన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, వారి తల్లిదండ్రులను నేడు ఆమె పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదుగురు గిరిజన, మైనార్టీ పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతే కనీసం వచ్చి పరామర్శించే సమయం కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. వైఫల్యాలను ఎండగడుతూ, సీఎంకు నెల రోజుల గడువు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ వ్యవధిలోగా ప్రభుత్వ ఆసుపత్రుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, గిరిజన గూడేలకు రహదారి సదుపాయాలు కల్పించాలని, కేంద్ర నిధుల వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులకు నిధులు కేటాయించకపోతే ఆదివాసీలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 'ఘెరావ్' చేపడతామని హెచ్చరించారు. రిమ్స్‌లో 150 ఏసీలు ఉన్నా ఒక్క మెకానిక్ కూడా లేకపోవడం, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో రూ.500 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని దుయ్యబట్టారు.

## ఏపీలో నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లు..

### క్యాబినెట్ ఆమోదం

అమరావతి: ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో పలు కీలక అంశాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో కొత్తగా నాలుగు పోలీస్ కమిషనరేట్లు ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి, కర్నూలు కేంద్రాలుగా వీటిని ఏర్పాటు చేయనున్నారు. రాజధాని అమరావతి పరిధిలోని గ్రామాల్లో రూ.1,548 కోట్లతో మౌలిక వసతుల పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి ఇన్‌ఫ్రా పనులకు అదనంగా రూ.644.98 కోట్లు, అసెంబ్లీ భవన స్పైర్, రూఫ్, లిఫ్ట్ పనులకు రూ.661 కోట్లు కేటాయించేందుకు క్యాబినెట్ అంగీకారం తెలిపింది. ఎల్పీఎస్ రైతులకు కనీస యాన్యుటీ చెల్లించేలా నిబంధనల సవరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

### ఇది ఎల్ నినో కాదు.. కాంగ్-నినో

## రాష్ట్రంలో కరెంట్ కోతలపై కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్రంలో నిరంతరాయంగా విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది 'ఎల్ నినో' ప్రభావం కాదని, పాలకుల అసమర్థత వల్లే తలెత్తిన 'కాంగ్-నినో' (కాంగ్రెస్ నినో) అని ఆయన ఎద్దేవా చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. "కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యుత్ కోతలు తప్పవని తాము ముందే హెచ్చరించామని, ఇప్పుడు అదే నిజమవుతోందని" కేటీఆర్ పేర్కొన్నారు. "కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది" అంటూ ఆయన ప్రభుత్వానికి చురకలంటించారు. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ వ్యవస్థ అత్యంత పటిష్ఠంగా నడిచిందని, కానీ కాంగ్రెస్ పాలనలో పరిస్థితి దారుణంగా మారిందని విమర్శించారు. అనేక సబ్‌స్టేషన్ల పరిధిలో రోజుకు 6 గంటలకు మించి విద్యుత్ సరఫరా కావడం లేదని పత్రికల్లో వస్తున్న కథనాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. విద్యుత్ కోతలకు ప్రభుత్వం ఎల్ నినోను సాకుగా చూపుతోందని, అయితే అసలు కారణం ప్రభుత్వ వైఫల్యమేనని కేటీఆర్ ఆరోపించారు. జెన్‌కో వద్ద తగినంత బొగ్గు నిల్వలు లేవని, సింగరేణి నుంచి ఏకంగా 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. బొగ్గు అందుబాటులో ఉన్నప్పటికీ థర్మల్ విద్యుత్ కేంద్రాలను, నీరు లేదన్న సాకుతో జల విద్యుత్ కేంద్రాలను మూసివేశారని దుయ్యబట్టారు. రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామన్న హామీని ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత రాష్ట్రాలకు కొత్త ఇంచార్జ్‌లను నియమించిన బీజేపీ అధిష్ఠానం




ఢిల్లీ: రాబోయే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో విజయమే ఏకైక లక్ష్యంగా బీజేపీ అధినాయకత్వం పార్టీ సంస్థాగత యంత్రాంగాన్ని భారీగా ప్రక్షాళన చేసింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త ఇంచార్జ్‌లు, సహ-ఇంచార్జ్‌ల జాబితాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధికారికంగా ప్రకటించారు. ప్రాంతీయ రాజకీయ సమీకరణలు, ఎన్నికల వ్యూహాలను ప్రామాణికంగా తీసుకుని కీలక నేతలకు ఈ బాధ్యతలు కట్టబెట్టారు.

తెలంగాణ: సునీల్ భన్సల్ ఇంచార్జ్‌గా వ్యవహరించనుండగా, అభయ్ పాటిల్, రేఖా శర్మ సహ-ఇంచార్జ్‌లుగా నియమితులయ్యారు. (సునీల్ భన్సల్ పశ్చిమ బెంగాల్ ఇంచార్జ్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తారు).

ఆంధ్రప్రదేశ్: అర్వింద్ భదౌరియా ఇంచార్జ్‌గా, తమిళనాడు మాజీ ఎమ్మెల్యే వనతి శ్రీనివాసన్ సహ-ఇంచార్జ్‌గా వ్యవహరిస్తారు.

తమిళనాడు: రామ్ మాధవ్ ఇంచార్జ్‌గా ఎంపికవ్వగా, కో-ఇంచార్జ్‌లుగా డీకే అరుణ, నిర్మల్ కుమార్ సురాణా బాధ్యతలు చేపట్టనున్నారు.

ఒడిశా: దగ్గుబాటి పురందేశ్వరి ఇంచార్జ్‌గా, డాక్టర్ స్వదేశ్ సింగ్ సహ-ఇంచార్జ్‌గా నియమితులయ్యారు.

కర్ణాటక: హరీశ్ ద్వివేది ఇంచార్జ్‌గా... తెలంగాణకు చెందిన డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు సహ-ఇంచార్జ్‌గా ఎంపికయ్యారు.

ఉత్తర ప్రదేశ్: దేశ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత ఉన్న యూపీకి జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే ఇంచార్జ్‌గా ఎంపికయ్యారు. ఆయనకు తోడుగా నలుగురు సహ-ఇంచార్జ్‌లను కేటాయించారు.

మహారాష్ట్ర: బైజయంత్ జయ్ పాండా ఇంచార్జ్‌గా వ్యవహరిస్తారు. ఆయనకు సహాయంగా అమిత్ మాలవీయ, సదానంద్ షెట్ తనవాడే, కమల్‌జీత్ సెహ్రావత్‌లను సహ-ఇంచార్జ్‌లుగా నియమించారు.

ఛత్తీస్‌గఢ్ - హర్యానా: మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీకి ఈ రెండు రాష్ట్రాల ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించారు.

ఢిల్లీ: డాక్టర్ వినయ్ సహస్రబుద్ధే ఇంచార్జ్‌గా, జాంయాంగ్ త్సేరింగ్ నామ్‌గ్యాల్, దర్శనాబెన్ జర్దోష్‌లను కో-ఇంచార్జ్‌లుగా నియమించారు.

గుజరాత్: తరుణ్ చుగ్ ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టనున్నారు.

హిమాచల్ ప్రదేశ్: శ్రీకాంత్ శర్మ ఇంచార్జ్‌గా వ్యవహరించనున్నారు.

మధ్యప్రదేశ్: మాజీ సీఎం బిప్లబ్ కుమార్ దేవ్ ఇంచార్జ్‌గా నియమితులయ్యారు.

## స్థానిక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేద్దాం



అమరావతి: 'సాధారణ ఎన్నికలు ప్రజల కోసం..స్థానిక ఎన్నికలు పార్టీ బలోపేతం కోసం.. ఆత్మాభిమానం తగ్గని రీతిలోనే జనసేన పోటీ చేస్తుంది. కూటమి ధర్మాన్ని పాటిస్తాం. అన్ని చోట్లా పొత్తులతోనే పోటీ చేస్తాం. అవసరమైతే మిత్రధర్మం పాటిస్తూనే పార్టీ బలంగా ఉందని కార్యకర్తలు నమ్మిన చోట పోటీకి దిగుతాం' అని ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. కాకినాడలో మంగళవారం జనసేన పార్టీ రాష్ట్ర స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అంతర్గతంగా నిర్వహించారు. పార్టీ నాయకులు తెలిపిన సమాచారం మేరకు అందులో పవన్‌కల్యాణ్ ప్రసంగం ఇలా ఉంది. 'స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలి. లోక్‌సభ స్థానాల వారీగా నియమించిన పార్టీ కమిటీలు మనం ఎక్కడెక్కడ బలంగా ఉన్నామో గుర్తించి సరైన నివేదికలు ఇవ్వాలి. పొత్తు ధర్మం పాటిస్తూనే మనం గెలిచే అన్ని స్థానాల్లోనూ పోటీ చేద్దాం. 2024 సాధారణ ఎన్నికలు రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల బాగు కోసమని దృష్టిలో ఉంచుకుని జనసేన కొన్ని త్యాగాలు చేసింది. ఈ స్థానిక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసుకుందాం. కార్యకర్తలు, పార్టీ నాయకులు ఏం చెబితే ఆ ప్రకారమే ముందుకు వెళ్దాం. పార్లమెంటరీ కమిటీలు ముందుగానే వాస్తవిక అంచనాలతో కచ్చితమైన అభ్యర్థుల జాబితాలను సిద్ధం చేస్తే స్థానిక ఎన్నికల్లోనూ వందశాతం విజయం సాధించడం పెద్ద కష్టం ఏమీ కాదు' అని పవన్‌కల్యాణ్ అన్నారు. స్థానిక ఎన్నికల పొత్తులో 15శాతం అంటూ పర్సంటేజీల లెక్కలపై కొన్ని ప్రచారాలు జరుగుతున్నాయని, అవి నిజంగా వారు మాట్లాడారో లేదో తనకు తెలియదని అన్నారు. 'మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల స్థాయిలోనే స్థానిక ఎన్నికల సర్దుబాట్లు జరిగిపోవాలి. తప్పనిసరి పరిస్థితులుంటే నేనే ముఖ్యమంత్రితో మాట్లాడతా. సాధారణ ఎన్నికల్లో నాయకుల గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తల ఎదుగుదలకు అందరూ పని చేయాలి. ఈ విషయంలో ఎవరూ నిర్లక్ష్యం ప్రదర్శించవద్దు. పురపాలక, నగరపాలక సంస్థలు, పరిషత్తు ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తీసుకోవాలి. ఈ ఎన్నికల ఫలితాలు జనసేన గౌరవం పెంచేలా ఉండాలి' అని అన్నారు. పార్టీలోకి వచ్చేందుకు అనేక చోట్ల ఆసక్తి కనబరుస్తున్నారని, సరైన వారిని పార్టీలోకి ఆహ్వానించాలని పార్టీ అధినేత సూచించారు. తొలుత పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. ఇటీవల విశాఖలో తాను మాట్లాడిన కొన్ని అంశాలను కార్యకర్తలు అపార్థం చేసుకున్నారని వివరణ ఇచ్చారు. పార్టీ విజయానికి నిబద్ధతతో పనిచేద్దామన్నారు. ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్, ఎంపీలు ఉదయ్ శ్రీనివాస్, బాలశౌరి, లింగమనేని రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదంఎంపీ వల్లభనేని బాలశౌరి హర్షం



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ మచిలీపట్టణం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గోవా షిప్‌యార్డు లిమిటెడ్ ఆధ్వర్యంలో భారీ రక్షణ, నౌకా నిర్మాణ ప్రాజెక్టు ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి హర్షం వ్యక్తం చేశారు. ఈ కీలక ప్రాజెక్టుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర కేబినెట్‌కు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సుమారు రూ. 8,000 కోట్ల పెట్టుబడితో మచిలీపట్టణం పోర్టు కేంద్రంగా గోవా షిప్‌యార్డు ఏర్పాటు కానుండటం నియోజకవర్గ పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత కలిగిన పరిణామమని బాలశౌరి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 3,000 మందికి ప్రత్యక్షంగా, 5,000 మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని తెలిపారు.గోవా షిప్‌యార్డు లిమిటెడ్ చేపడుతున్న ఈ విస్తరణ ప్రాజెక్టు మచిలీపట్టణాన్ని రక్షణ, నౌకా నిర్మాణ రంగంలో కీలక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్ అవసరాలకు అనుగుణంగా నౌకా నిర్మాణం, మరమ్మతుల కార్యకలాపాలకు ఈ ప్రాజెక్టు దోహదపడనుంది.

## గోశాలలో పారిశుధ్యంపై జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీ.

బ్లాక్ స్పాట్స్ ను గ్రీన్ స్పాట్స్ గా మార్చండి....జిల్లా పంచాయతీ అధికారి ఎం.ధనలక్ష్మి





పెనమలూరు శ్రీ వార్త న్యూస్ కృష్ణాజిల్లా పెనమలూరు మండలం గోశాల గ్రామంలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి ఎం.ధనలక్ష్మి స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలను ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రజల భాగస్వామ్యంతో నిరంతర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాలు, డ్రైనేజీలు, చెత్త సేకరణ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించారు. తడి, పొడి చెత్తను ఇంటింటి నుంచి వేర్వేరుగా సేకరించే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.బ్లాక్ స్పాట్స్ – గ్రీన్ స్పాట్స్:లి గ్రామంలో గుర్తించిన చెత్త పేరుకుపోయే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) పూర్తిగా శుభ్రపరచి, వాటిని పచ్చదనం, సుందరీకరణతో కూడిన గ్రీన్ స్పాట్స్ గా అభివృద్ధి చేయాలన్నారు. డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో అలర్ట్:లి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, డ్రైనేజీలు, కాలువలను ముందస్తుగా శుభ్రపరచాలని ఆదేశించారు. అత్యవసర సిబ్బంది, పారిశుధ్య వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు.అలాగే పంచాయతీ వద్ద బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్, సున్నం, దోమల నివారణ మందులు, ఇతర పారిశుధ్య సామగ్రి నిల్వలను పరిశీలించి, స్టాక్ బ్యాలెన్స్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వర్షాకాలంలో నీటి ద్వారా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలకుండా తాగునీటి క్లోరినేషన్, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వక్ఫ్ భూమి అక్రమాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయండి:

ప్రభుత్వానికి సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ ఫిర్యాదు



అమరావతి, శ్రీ వార్త న్యూస్ కృష్ణాజిల్లా పత్తేలంక గ్రామంలోని మసీదు మాన్యానికి చెందిన 32.69 సెంట్ల వ్యవసాయ భూమిని 48 మంది రైతుల పేర్లతో ఎల్.పి నంబర్లు, ఖాతా నంబర్లు కేటాయించి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసి లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడిన పమిడిముక్కల తహసీల్దార్ కె.నవీన్ కుమార్, పత్తేలంక వీఆర్వోలు, సర్వేయర్లు, రీ-సర్వే ప్రత్యేక అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిసి.హెచ్. శ్రీధర్ కి ఫిర్యాదు చేశారు.రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి సి.హెచ్. శ్రీధర్ కి బుధవారం అమరావతి సచివాలయంలో లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు సచివాలయంలో స్టాంప్ వేశారు.ఈ వ్యవహారంపై కృష్ణా జిల్లా కలెక్టర్ ద్వారా విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో కోరారు.

## నిమజ్జనానికి తరలివచ్చిన గణ నాధుడు (ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు)









నిజాంపేట్,శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి నిజాంపేట్ శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయం వద్ద గత

తొమ్మిది రోజులుగా పూజలందుకున్న గణనాధుడుఈరోజు బుధవారం నిమజ్జనానికి తరలి వచ్చాడు. ఆలయ ప్రధాన అర్చక స్వామి అకలంకం బదరీ నారాయణాచార్యులు ఆధ్వర్యంలో పలువురు పండితుల ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం వూరేగింపుగా నిమజ్జనం జరిగే రామాలయం సమీపంలో వున్న పార్క్ చెరువు వద్ద నిమజ్జనం జరిగింది.అనంతరం శ్రీ సీతారామ చంద్రస్వామిఆలయం వద్ద అన్నదానం జరిగింది.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తమైన ఎన్టీఆర్ జిల్లా విద్యుత్ అధికారులు

విద్యుత్ అంతరాయాలను వెంటనే పునరుద్ధరించేందుకు ప్రత్యేక చర్యలు



విజయవాడ శ్రీ వార్త న్యూస్ పశ్చిమమధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఎన్టీఆర్ జిల్లాలో కురుస్తున్న విస్తారమైన వర్షాల నేపథ్యంలో ఏపీసీపీడీసీఎల్ ఎన్టీఆర్ జిల్లా విద్యుత్ అధికారులు అప్రమత్తమయ్యారు. వర్షాలు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.జిల్లాలోని విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఫీడర్లు, విద్యుత్ లైన్ల పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేందుకు అదనపు సిబ్బంది, అవసరమైన విద్యుత్ సామగ్రి, వాహనాలను సిద్ధంగా ఉంచారు.వర్షాల కారణంగా చెట్లు లేదా కొమ్మలు విద్యుత్ తీగలపై పడటం, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తిన వెంటనే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతు పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పరిస్థితిని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:భారీ వర్షాల సమయంలో ప్రజలు తెగిపడిన విద్యుత్ తీగలు, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, తడిసిన విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడినట్లు గుర్తిస్తే వాటిని తాకకుండా వెంటనే సమీప విద్యుత్ అధికారులకు లేదా 1912 విద్యుత్ కస్టమర్ కేర్‌కు సమాచారం అందించాలని తెలిపారు.ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ 24 గంటలూ విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు ఎన్టీఆర్ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ యూ. హనుమయ్య తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏడుకొండలరావు, విశ్వేశరప్రసాద్, శ్రీనివాసరావు ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 30న పేదలకు పట్టాభిషేకం.

## సీఎం చేతుల మీదుగా పండగ వాతావరణంలో పట్టాల పంపిణీ

అన్ని హక్కులతో ప్రజల దశాబ్దాల కల నెరవేరుతున్న శుభవేళలి

ఇంకా ఎవరైనా మిగిలితే రెండో దశలో వారి సమస్యలనూ పరిష్కరిస్తాం....ఎంపీ కేశినేని శివనాథ్,

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




విజయవాడ శ్రీ వార్త న్యూస్ పేదల ఆత్మగౌరవాన్ని కాపాడటం, ప్రతి పేద కుటుంబానికి శాశ్వత చిరునామా, పూర్తి హక్కులతో కూడిన ఆస్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 30న విజయవాడలో గౌరవ ముఖ్యమంత్రి చేతులమీదుగా పండగ వాతావరణంలో పట్టాల పంపిణీ జరగనుందని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. తొలిదశలో జిల్లా వ్యాప్తంగా 24,042 మంది లబ్ధిదారులకు రూ. 23,213 కోట్ల మార్కెట్ విలువ కలిగిన ఆస్తి క్రమబద్ధీకరణ ద్వారా పేదల చేతికి అందుతుందని పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో ఎంపీ కేశినేని శివనాథ్.. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన జరిగే కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇది ప్రజల ప్రభుత్వమని.. పేదల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. 1970, 1980ల్లో, తదుపరి సంవత్సరాలలో జారీచేసిన ఎన్‌టీఆర్ పట్టాలు, ఇతర పట్టాలకు సంబంధించి 12,710 మంది లబ్ధిదారులకు జీవోఎంఎస్ నెం.306 ద్వారా మేలు జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూముల్లో ఉంటున్న 2,586 మంది లబ్ధిదారుల కేసులను జీవోఎంఎస్ నెం.30 ద్వారా పరిష్కరించి, క్రమబద్ధీకరించడం జరిగిందన్నారు. 8,746 మంది ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్ (పీవోటీ) ఉల్లంఘనదారుల సమస్య కూడా పరిష్కారమైందన్నారు. ఇలా ఎన్.టి.ఆర్. జిల్లా పరిధిలోని విజయవాడ పశ్చిమ, విజయవాడ తూర్పు, విజయవాడ మధ్య, గన్నవరం, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు నియోజకవర్గాల పరిధిలో 24,042 మంది లబ్ధిదారులకు చెందిన 616.56 ఎకరాల (దాదాపు 29,84,145 చదరపు గజాలు) భూమికి సంబంధించి ప్రైవేటు ఆస్తికి సమానంగా అన్ని హక్కులతో పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు. ఇందుకు గౌరవ ముఖ్యమంత్రికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ ప్రజల దశాబ్దాల కల నెరవేరుతోందని.. రెండో దశలోనూ మిగిలిన వారి సమస్యలు పరిష్కారమవుతాయని, అందరికీ న్యాయం జరుగుతుందని వివరించారు. సమష్టి కృషి, పటిష్ట సమన్వయం కారణంగా ఇది సాధ్యమైందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. వివిధ సమావేశాల్లో చర్చించి, సమస్య పరిష్కారానికి కృషిచేయడం జరిగిందని, దశాబ్దాలుగా జఠిలంగా ఉన్న సమస్యను పరిష్కరించి, పేదలకు భరోసా కల్పించినందుకు గౌరవ సీఎం, గౌరవ డిప్యూటీ సీఎంలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఏవైనా ఉంటే వాటిని కూడా పరిశీలించి క్రమబద్ధీకరించడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ,ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు సమష్టిగా కృషిచేసి పట్టాల పంపిణీకి సన్నద్ధమైనట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ ఉత్తర్వులు, నియమనిబంధనలను అనుసరించి పట్టాలు అందించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మానవ రూపంలో తిరుగాడే దైవం మన తోట ప్రేమ్ కు చిరు సత్కారం



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ ప్రముఖ న్యాయవాది శ్రీలంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూజనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు సమాచారం మేరకు ఆదివారం అర్ధరాత్రి విషమ పరిస్థితుల్లో ఉన్న బందరు మండలం పోలాట తిప్ప గ్రామానికి చెందిన జనసేన నాయకులు మోకా రవి తీవ్రమైన గుండె నొప్పితోబాధపడుతూ డాక్టర్ తోట ప్రేమ వద్దకు రావడం జరిగిందని తెలిపారు. విషమ పరిస్థితిని తెలుసుకున్న డాక్టర్ ప్రేమ్ మొదటి గోల్డెన్ అవర్ లో అత్యవసర వైద్య సహాయం ఉచితంగా అందించి ప్రాణం నిలిపి డాక్టర్ వృత్తికే వన్నె తెచ్చారని బాలాజీ పేర్కొన్నారు మచిలీపట్నం ప్రజల గుండెచప్పుడుగా డాక్టర్ తోట ప్రేమ్ కీర్తి గడించారని అభినందించారు.అత్యవసర పరిస్థితుల్లో మచిలీపట్నంలో గుండె వైద్య నిపుణులు లేని లోటును అన్నివేళలా అందుబాటులో ఉంటూ దైవం మానవ రూపేనా అన్న విధంగా డాక్టర్ తోట ప్రేమ్ ప్రజల అభిమానం ఆశీస్సులు అభినందనలు పొందుతున్నారని డాక్టర్ తోట ప్రేమ్ కార్డియాలజిస్ట్ గా ఎంత పేరు ప్రఖ్యాతలు సంపాదించినప్పటికీ రోగులకు కుటుంబ సభ్యుడిగా ప్రేమ్ ప్రవర్తించే తీరు రోగులలో కొండంత ధైర్యాన్ని నింపి నేనున్నాను అనే భరోసాని ఇచ్చే వీరి వ్యక్తిత్వానికి మాటలు చాలవని పేర్కొన్నారు తోట ప్రేమ్ ను ప్రముఖన్యాయవాది లంకిశెట్టి బాలాజీ,మాజీ కార్పొరేటర్ శ్రీమతి వనజ లంకిశెట్టిలి, సంఘ సేవకురాలు శ్రీమతి వరలక్ష్మి జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు డాక్టర్ తోట ప్రేమ్ ను శాలువాతో సత్కరించి ప్రాణదాతకు అభినందనలు తెలియజేశారు ఫోన్ సమాచారంతో జన సైనికుడైన మోకారవికి నగర అధ్యక్షుడు గడ్డం రాజు మరియు జన సైనికులు అండగా నిలబడి డాక్టర్ తోట ప్రేమ్ సూచన మేరకు,బండి రామకృష్ణ ఆదేశాలతో విజయవాడ అనూస్ హాస్పిటల్ తరలించి మోకా రవికి అండగా నిలబడి నాయకుడిగా కాకుండా సేవకుడిగా తన బాధ్యతను నెరవేర్చడం గడ్డం రాజు మానవత్వానికి మచ్చుతునకని బాలాజీ అన్నారు ఈ కార్యక్రమంలో లంకిశెట్టి బాలాజీ,మాజీ కార్పొరేటర్ ఉప ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతిలంకి శెట్టివనజ, సమాజ సేవకురాలు శ్రీమతి వరలక్ష్మిజనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మండలిని కలిసిన ఐ సి డి ఎస్ నూతన సిడిపిఓ ఈపూరు వాణి

సౌకర్యాలు కల్పనపై దృష్టి సారించాలి



అవనిగడ్డ సెప్టెంబర్ 23 శ్రీ వార్త అవనిగడ్డ ఐసీడీఎస్ నూతన సీడీపీఓ ఈపూరి వాణి బుధవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఐసీడీఎస్ అవనిగడ్డ సబ్ డివిజనుకు నూతన సీడీపీఓగా నియమితులైన సందర్భంగా వాణి ఆయనను కలిసి సత్కరించారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని ఆమెకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ షెహనాజ్ బేగం, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వినాయకుని నిమగ్నం

-తాడేపల్లి వైభవంగా గణనాథుని గ్రామోత్సవం



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మండల పరిధిలోని తాడేపల్లిలో గణనాధుని గ్రామోత్సవం బుధవారం అత్యంత వైభవంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు టెంకాయలు సమర్పించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీర్వచనాలు పొందారు. అనంతరం మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో తాడేపల్లి పురవీధులలో గణనాధుని వూరేగింపుగా తీసుకుని వెళ్లారు. ఈ



గ్రామోత్సవంలో టిడిపి సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, మాజీ డిసి చైర్మన్ సూరపనేని శివరాంప్రసాద్ మాజీ ఉపసర్పంచ్లు యార్లగడ్డ వీరభద్రరావు, లక్ష్మణరావు, గ్రామ ప్రముఖులు మొవ్వ శ్రీరామమూర్తి, వెంకట్రావు భక్తులు పెద్ద సంఖ్యలో గణనాథ నిమగ్నంలో పాల్గొన్నారు.

## పాఠశాల బస్సు డ్రైవర్లు నిబద్ధతతో విధులు నిర్వహించాలి

విద్యార్థుల భద్రత డ్రైవర్లపై ఉన్న అత్యంత కీలక బాధ్యత

డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలి

డ్రైవింగ్ నైపుణ్యంతో పాటు మంచి ప్రవర్తన, వాహన నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి....జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ





విజయవాడ శ్రీ వార్త న్యూస్ పాఠశాల విద్యార్థులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడంలో పాఠశాల బస్సు డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ డ్రైవర్లు నిబద్ధతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. విజయవాడ బెంజ్ సర్కిల్‌లోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల బస్సు డ్రైవర్లకు డ్రైవింగ్ మెళకువలు, రహదారి భద్రత, విద్యార్థుల సురక్షిత ప్రయాణం తదితర అంశాలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ పాఠశాల బస్సు డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలని తెలిపారు. యూనిఫామ్‌లో ఉన్న డ్రైవర్లను చూడటం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు భద్రతపై మరింత నమ్మకం, భరోసా కలుగుతుందని అన్నారు. పాఠశాల బస్సుల్లో ప్రయాణించే విద్యార్థుల భద్రత ప్రధానంగా డ్రైవర్ల బాధ్యతపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ బాధ్యతను ప్రతి డ్రైవర్ అత్యంత జాగ్రత్తగా, నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు.డ్రైవర్లు కేవలం డ్రైవింగ్‌లో నైపుణ్యం కలిగి ఉండటం మాత్రమే కాకుండా సహనం, సమయపాలన, మంచి ప్రవర్తన, బాధ్యతాయుత వైఖరి, వాహన నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులను తీసుకెళ్లే సమయంలో రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వాహనాన్ని అత్యంత అప్రమత్తంగా నడపాలని తెలిపారు. డ్రైవింగ్‌లో ఎప్పటికప్పుడు తాజా మెళకువలను నేర్చుకుంటూ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని డ్రైవర్లకు సూచించారు. విద్యార్థుల సురక్షిత రవాణా విషయంలో పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పాఠశాల బస్సులు, టాక్సీలు నడిపే డ్రైవర్లకు ఎప్పటికప్పుడు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రైవర్లు కూడా మేలైన డ్రైవింగ్ పద్ధతులు,రహదారి భద్రతా చర్యలు, వాహనాల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై పరస్పరం చర్చించుకుని తమ అనుభవాలను పంచుకోవాలని అన్నారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, రవాణా శాఖ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థుల భద్రతకు సంబంధించి డ్రైవర్లకు అవసరమైన సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాఠశాల బస్సు డ్రైవర్లకు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులు, రహదారి భద్రతా నియమాలు, వాహన నిర్వహణ, విద్యార్థుల పట్ల బాధ్యతాయుత ప్రవర్తన తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఎం.పురేంద్ర, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది, పాఠశాల బస్సు, టాక్సీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గట్టిగా నిలబడండి పోరాడండి. ప్రజలు మన వైపే ఉన్నారు

:శ్రీ వైయస్ జగన్ స్పష్టీకరణ

చంద్రబాబు పాలనంతా అరాచకపర్వం

ప్రశ్నిస్తే అక్రమ కేసులు. వేధింపులు

అన్నింటినీ ప్రజల్లో గట్టిగా ఎండగట్టాలి

:శ్రీ వైయస్ జగన్ పిలుపు



వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గ్రేటర్ విశాఖలో పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, నాయకులతో పాటు, ముఖ్య కార్యకర్తలతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం అయ్యారు.పార్టీ సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, గుడివాడ అమర్‌నాథ్, కెకె రాజు, వరుదు కళ్యాణి, గొల్ల బాబూరావు, అదీప్‌రాజు, పి.నాగిరెడ్డి, మల్లా విజయ్‌ప్రసాద్, వాసుపల్లి గణేష్‌కుమార్, తిప్పల దేవన్‌రెడ్డి, మొల్లి అప్పారావు, మలసాల భరత్‌కుమార్, బొత్స అనూష, మాజీ మేయర్లు జి.హరివెంకటకుమారి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.చంద్రబాబు వచ్చాకే విశాఖలో సమస్యలుతీవ్ర నీటి ఎద్దడి. మూడ్రోజులకు ఓసారి నీటి సరఫరాపోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుతో నష్టందాదాపు 75 టీఎంసీల నీటి నిల్వ తగ్గుతుందిఆ విధంగా గోదావరి నీటిని కోల్పోతున్నాం:శ్రీ వైయస్ జగన్ ధ్వజంనాడు వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో విప్లవాత్మక మార్పులుఅన్ని రంగాల్లో విశేష అభివృద్ధి. విశాఖ, ఉత్తరాంధ్రలో పురోగతివెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వంలో అంతా రివర్స్రెండు ప్రభుత్వాల మధ్య తేడాపై ప్రజలు చర్చించుకుంటున్నారుప్రజలు అన్నీ గుర్తించారు. మన పాలన మెచ్చుకుంటున్నారుఅందుకే రెండేళ్లలోనే వెన్నుపోటు పార్టీ కూటమిపై తీవ్ర వ్యతిరేకత:గుర్తు చేసిన శ్రీ వైయస్ జగన్వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వంలో అరాచకాలుగతి తప్పి వ్యవహరిస్తున్న పోలీసులు. దారుణ వేధింపులుడిజిటల్ డైరీతో అన్ని లెక్కలు తేలుస్తాంఅందుకే ఇకనైనా పద్ధతి మార్చుకొండిలేని పక్షంలో మా ప్రభుత్వం వచ్చాక చర్యలు తప్పవు:సమావేశంలో తేల్చి చెప్పిన శ్రీ వైయస్ జగన్తాడేపల్లి: స్థానిక ఎన్నికల్లో గట్టిగా నిలబడి పోరాడాలని, ప్రజలంతా వైయస్సార్‌సీపీ వైపే ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. చంద్రబాబు పాలనంతా అరాచకపర్వం అని, ప్రశ్నిస్తే అక్రమ కేసులు. వేధింపులు కొనసాగుతున్నాయని, వాటన్నింటినీ ప్రజల్లో గట్టిగా ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు వచ్చాకే విశాఖలో సమస్యలు మొదలయ్యాయన్న శ్రీ వైయస్ జగన్, నగరంలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని, మూడ్రోజులకు ఓసారి నీటి సరఫరా అవుతోందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుతో నష్టం జరుగుతోందని, దాదాపు 75 టీఎంసీల నీటి నిల్వ తగ్గుతుందని, ఆ మేరకు గోదావరి నీటిని కోల్పోతున్నామని గుర్తు చేశారు. వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వంలో అరాచకాలు జరుగుతున్నాయన్న శ్రీ వైయస్ జగన్, పోలీసులు గతి తప్పి వ్యవహరిస్తున్నారని, దారుణంగా వేధిస్తున్నారని తెలిపారు. డిజిటల్ డైరీతో అన్ని లెక్కలు తేలుస్తామన్న ఆయన, ఇకనైనా వారు పద్ధతి మార్చుకోవాలని



కోరారు. లేని పక్షంలో తమ ప్రభుత్వం వచ్చాక చర్యలు తప్పవని హెచ్చరించారు. వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గ్రేటర్ విశాఖలో పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, నాయకులతో పాటు, ముఖ్య కార్యకర్తలతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా శ్రీ వైయస్ జగన్ ఏం మాట్లాడారంటే..:ఈరోజు ప్రతి ఇంట్లో అదే చర్చ: మన ఐదేళ్ల పాలనకు, ప్రస్తుతం రెండున్నరేళ్ల చంద్రబాబు పాలనకు మధ్య ఉన్న తేడాను ఈరోజు ప్రతి ఇంట్లో చర్చించుకుంటున్నారు. మన హయాంలో ప్రజలకు అందిన పాలనకు, ఇప్పటి పాలనకు మధ్య వ్యత్యాసం ప్రతి కుటుంబానికీ స్పష్టంగా కనిపిస్తోంది. మన ఐదేళ్ల పాలనలో గతంలో ఎన్నడూ జరగని మార్పులు తీసుకొచ్చాం. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థను మార్చాలన్న చిత్తశుద్ధితో పని చేశాం. రాజకీయాల్లో నాయకుడి మీద, పార్టీ మీద విశ్వసనీయతను పెంచేందుకు కృషి చేశాం.

గతంలో మేనిఫెస్టో అంటే ఎన్నికల సమయంలో ఇష్టానుసారంగా హామీలు ఇవ్వడం, ఎన్నికలు ముగిసిన తర్వాత దాన్ని చెత్తబుట్టలో పడేయడం అనే పరిస్థితి ఉండేది. ఆ పరిస్థితిని మార్చింది వైయస్సార్‌సీపీ ప్రభుత్వం. మేనిఫెస్టోను కేవలం రెండు పేజీల్లో, ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా తీసుకొచ్చాం. దాన్ని ఒక భగవద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా భావించి 99 శాతం హామీలను అమలు చేశాం. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు అంతటి ప్రాధాన్యం ఇచ్చిన ప్రభుత్వం మనది.విద్య, వైద్యం, ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు: నాడు మనం కేవలం మేనిఫెస్టో అమలుతోనే సరిపెట్టుకోలేదు. గతంలో సాధ్యం కాదనుకున్న ఎన్నో కార్యక్రమాలను సాధ్యం చేసి చూపించాం.విద్యా రంగం: ప్రభుత్వ బడులను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాం. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడగలవా అనే సందేహం గతంలో ఉండేది. మన ప్రభుత్వ హయాంలో ఆ పరిస్థితిని పూర్తిగా మార్చాం. నాడు--నేడు (మనబడి) కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చాం. ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టాం. మూడో తరగతి నుంచే టోఫెల్‌ను ఒక పీరియడ్‌గా అందుబాటులోకి తీసుకొచ్చాం. ఒక పేజీ ఇంగ్లిష్, మరో పేజీ తెలుగు ఉండేలా ద్విభాషా (బైలింగ్వువల్) పాఠ్య పుస్తకాలను అందించాం. ఆరో తరగతి నుంచి డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేశాం. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించాం. పిల్లలు ఏం తింటున్నారు, వారికి ఎలాంటి పౌష్టికాహారం అందుతోంది అనే విషయాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. ఈ మార్పులతో ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలు అవసరమయ్యే పరిస్థితి వచ్చింది. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు ఖాళీ లేవని బోర్డులు పెట్టే స్థాయికి తీసుకెళ్లగలిగాం.ఒక వ్యవస్థలో చిత్తశుద్ధితో పనిచేస్తే ఎంతటి మార్పులైనా తీసుకురావచ్చని మన ప్రభుత్వం నిరూపించింది.వైద్య--ఆరోగ్య రంగం: వైద్య రంగంలో గతంలో ఎన్నడూ లేని మార్పులు తీసుకొచ్చాంవైద్య రంగంలోనూ మనం తీసుకొచ్చిన మార్పులు గతంలో ఎన్నడూ జరగలేదు. మన ప్రభుత్వం రాకముందు ఆరోగ్యశ్రీ కేవలం 1000 ప్రొసీజర్లకే పరిమితమై ఉండేది. దాన్ని 3,300 ప్రొసీజర్లకు విస్తరించాం. పథకంలో పేదవారికి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందేలా చేశాం.నాడు--నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలను మార్చాం. కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రులను తీర్చిదిద్దేందుకు కృషి చేశాం. గతంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండని పరిస్థితి ఉండేది. దేశవ్యాప్తంగా స్పెషలిస్టు వైద్యుల కొరత 61 శాతం ఉంటే, మన ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో ఆ కొరతను కేవలం 4 శాతానికి పరిమితం చేయగలిగాం.జీరో వేకెన్సీ పాలసీ తీసుకొచ్చి ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాం. మందులు దొరకని పరిస్థితిని మార్చి, డబ్ల్యూహెచ్‌వో, జీఎంపీ ప్రమాణాలు కలిగిన మందులు మాత్రమే అందుబాటులో ఉండేలా చేశాం. గ్రామస్థాయి వరకు విలేజ్ క్లినిక్‌లను తీసుకొచ్చాం. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టాం. ప్రతి మండలంలో రెండు పీహెచ్‌సీలు, ఒక్కో పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు ఉండేలా వ్యవస్థను రూపొందించాం. మండలానికి నలుగురు వైద్యులు, రెండు 104 వాహనాలను అందుబాటులో ఉంచాం. ఒక వైద్యుడు పీహెచ్‌సీలో సేవలు అందిస్తుంటే, మరో వైద్యుడు 104 వాహనంలో తనకు కేటాయించిన గ్రామాలకు వెళ్లి ప్రజలకు వైద్య సేవలు అందించేలా చేశాం. దీంతో ప్రజలకు గ్రామస్థాయిలోనే వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స చేయడమే కాకుండా, ముందుగానే గుర్తించి నివారించే ప్రివెంటివ్ కేర్‌లోనూ కీలక మార్పులు తీసుకొచ్చాం. ఇవన్నీ సాధ్యమవుతాయా అని గతంలో ఎవరైనా అడిగితే సాధ్యం కాదనే సమాధానం వచ్చేది. కానీ వాటిని సాధ్యం చేసి చూపించింది మన ప్రభుత్వం.గ్రామ స్వరాజ్యం:

గ్రామస్థాయిలోనే పరిపాలనను ప్రజలకు చేరువ చేశాం. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను తీసుకొచ్చాం. ప్రతి 60 నుంచి 70 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించి ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకే చేర్చాం. లంచం లేకుండా, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పేదవారికి సేవలు అందించగలమని నిరూపించాం.సంక్షేమ పథకాల సొమ్మును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశాం. ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రతి ఇంటికీ ప్రభుత్వ సాయం అందేలా వ్యవస్థను రూపొందించాం. కుల ధ్రువీకరణ పత్రం వంటి సేవలను కూడా వాలంటీర్లు ప్రజల ఇంటి వద్దకే తీసుకొచ్చే పరిస్థితి కల్పించాం.వ్యవసాయం పండగ: గ్రామస్థాయిలో రైతులకు అండగా ఆర్బీకే వ్యవస్థ తీసుకొచ్చాం. వ్యవసాయ రంగంలోనూ గతంలో ఎన్నడూ చూడని మార్పులు తీసుకొచ్చాం. ప్రతి ఎకరాను ఈ--క్రాప్ నమోదు చేసి, ఉచిత పంటల బీమా అమలు చేశాం. రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామస్థాయిలోనే రైతులకు సేవలు అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి ఆర్బీకేలో ఒక వ్యవసాయ గ్రాడ్యుయేట్‌ను నియమించాం. ప్రతి పంటకు ప్రకటించిన గిట్టుబాటు ధరలను రైతులకు తెలిసేలా ఆర్బీకేల్లో ప్రదర్శించాం. ఎక్కడైనా రైతులకు గిట్టుబాటు ధర లభించని పరిస్థితి ఉంటే, ఆర్బీకే సిబ్బంది సీఎం--యాప్ ద్వారా వివరాలను నమోదు చేసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే వ్యవస్థను ఏర్పాటు చేశాం.



వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించే విధానాన్ని తీసుకొచ్చాం. అవసరమైన చోట జాయింట్ కలెక్టర్, మార్క్‌ఫెడ్ అధికారులు జోక్యం చేసుకొని కొనుగోళ్లకు చర్యలు చేపట్టేలా చేశాం. రైతులకు సరైన ధర దక్కేలా కొనుగోలు వ్యవస్థలో పోటీని పెంచేందుకు కృషి చేశాం.కోవిడ్ సంక్షోభంలోనూ..: మన ఐదేళ్ల పాలనలో రెండున్నరేళ్లపాటు కోవిడ్ పరిస్థితులు ఎదురైనా ఏనాడూ సాకులు చెప్పలేదు. కోవిడ్ కారణంగా హామీలు అమలు చేయలేకపోతున్నామని చేతులెత్తేయలేదు. ఒకవైపు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ, మరోవైపు వ్యవస్థల్లో గతంలో ఎన్నడూ లేని మార్పులు తీసుకొచ్చాం.ఇప్పుడు అంతా 'రివర్స్': మన హయాంలో ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో మహిళా పోలీసు అందుబాటులో ఉండేవారు. దిశ యాప్‌ను తీసుకొచ్చాం. ఆపదలో ఉన్న మహిళలు ఫోన్ చేసినా, ఫోన్‌ను షేక్ చేసినా పోలీసులు వెంటనే స్పందించి సహాయం చేసే వ్యవస్థను ఏర్పాటు చేశాం.

–నీ, ఇప్పుడు పరిస్థితులన్నీ రివర్స్ గేర్‌లోకి వెళ్లిపోయాయి. రాష్ట్రంలో రూపాయికి చాక్లెట్ వస్తుందో లేదో తెలియదు. కానీ విశాఖపట్నంలో మాత్రం చంద్రబాబు తనకు కావాల్సిన వారికి 99 పైసలకే భూములు ఇస్తున్నారు. ఒకవైపు భూముల కేటాయింపుల్లో అక్రమాలు జరుగుతున్నాయి. మరోవైపు గ్రామాలు, పట్టణాల్లో గంజాయి, మద్యం విచ్చలవిడిగా అందుబాటులోకి వస్తున్నాయి. గుడి పక్కన, బడి పక్కన, వీధి చివర ఎక్కడపడితే అక్కడ మద్యం, గంజాయి అందుబాటులోకి వస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతంలో గ్రామస్థాయిలో మహిళా పోలీసులు ఉండటంతో ఇలాంటి ఘటనలపై వెంటనే సమాచారం అందేది. వాటిని అరికట్టేందుకు ఒక వ్యవస్థ ఉండేది. ఇప్పుడు ఆ వ్యవస్థను నిర్వీర్యం చేసి, అక్రమ కార్యకలాపాలకు మరింత అవకాశం ఇస్తున్నారు. గతంలో సచివాలయానికి వెళ్తే లంచం లేకుండా పనులు జరిగేవి. వాలంటీర్లు ఇంటికి వచ్చి ప్రజలకు అవసరమైన సేవలు అందించేవారు.ఇప్పుడు కుల ధ్రువీకరణ పత్రం కావాలన్నా, జనన ధ్రువీకరణ పత్రం కావాలన్నా లంచం ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని ప్రజలు చెబుతున్నారు.హామీలతో ప్రతి కుటుంబానికి మోసం: ఎన్నికల హామీలతో ప్రతి కుటుంబాన్ని మోసం చేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరి ఫొటోలు, సంతకాలతో బాండ్లు ఇచ్చారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ హామీల వర్షం కురిపించారు. జగన్ ఇచ్చే పథకాలన్నీ కొనసాగించడమే కాకుండా, వాటికి మూడింతలు అదనంగా ఇస్తామని ప్రతి ఇంటికీ వెళ్లి చెప్పారు. జూన్ 2024 నుంచే తమ హామీల అమలు ప్రారంభమవుతుందని ప్రచారం చేశారు. అమ్మ ఒడి కింద జగన్ ఒక కుటుంబానికి రూ.15 వేలు ఇస్తుంటే, చంద్రబాబు మాత్రం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తలా రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. ముగ్గురు పిల్లలుంటే ముగ్గురికీ, నలుగురు పిల్లలుంటే నలుగురికీ రూ.15 వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంట్లో మహిళ కనిపిస్తే నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఇస్తామని చెప్పారు. ఒక కుటుంబంలో ఎంతమంది అర్హులైన మహిళలు ఉంటే అంతమందికీ ఈ సాయం అందుతుందని ప్రచారం చేశారు. నిరుద్యోగ యువకుడు కనిపిస్తే నెలకు రూ.3 వేల చొప్పున ఏడాదికి రూ.36 వేలు ఇస్తామని చెప్పారు. ఒక కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు నిరుద్యోగులు ఉన్నా అందరికీ ఈ సాయం అందుతుందని హామీ ఇచ్చారు.రైతుల దగ్గరకు వెళ్లి, జగన్ రైతు భరోసా కింద పీఎం కిసాన్‌తో కలిపి రూ.13,500 ఇస్తుంటే, తాము అన్నదాత సుఖీభవ పేరుతో పీఎం కిసాన్‌తో కలిపి రూ.26 వేలు ఇస్తామని చెప్పారు. మన ప్రభుత్వం వైయస్సార్ చేయూత కింద మహిళలకు రూ.18,750 చొప్పున సాయం అందిస్తే, చంద్రబాబు మాత్రం 50 ఏళ్లు దాటిన మహిళలకు ఏడాదికి రూ.48 వేల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారు. అలా ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రతి కుటుంబ సభ్యుడికీ విడివిడిగా లెక్కలు చెప్పి హామీలు ఇచ్చారు. వాటిపై బాండ్లు రాసిచ్చారు. సంతకాలు పెట్టారు. ప్రమాణాలు చేశారు. ఇప్పుడు ఆ బాండ్లకు విలువ ఏమిటి? ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలకు విలువ ఏమిటి? రాజకీయాల్లో విశ్వసనీయత అంటే ఏమిటి? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.డీఎస్సీలో అక్రమాలు. ప్రశ్నిస్తే వేధింపులు: డీఎస్సీ నియామకాల్లో జరుగుతున్న పరిణామాలు చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. స్పోర్ట్స్ కోటా పేరుతో పరీక్ష లేకుండానే టీచర్ ఉద్యోగాలు ఇచ్చేశారు. ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు ఏ స్థాయికి చేరాయో చెప్పడానికి ఇవే ఉదాహరణలు. ప్రభుత్వాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులతో వేధిస్తున్నారు. తప్పుడు సాక్ష్యాలు సృష్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రెడ్ బుక్ పాలన సాగిస్తున్నారు. ఇదే సమయంలో చంద్రబాబుకు అనుకూలంగా వ్యవహరించే కొన్ని మీడియా సంస్థలు వాస్తవాలను పక్కనపెట్టి ప్రభుత్వానికి అనుకూలంగా ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నాయి. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్, బాండ్ల పేరుతో ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయేలా ప్రచారం చేస్తున్నారు. హామీలన్నీ అమలైపోయాయని, ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి: ఉత్తరాంధ్ర అభివృద్ధికి మన ప్రభుత్వం చేసిన కృషి అందరికీ తెలిసిందే. దాని గురించి మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మన హయాంలో ఏం చేశామో మీరే ప్రజలకు వివరించగలరు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మూలపేట పోర్టు వరకు, అదానీ డేటా సెంటర్ నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాల వరకు ఉత్తరాంధ్రలో మన ప్రభుత్వం చేపట్టిన పనులు కనిపిస్తాయి.విశాఖపట్నంలో ఏకంగా 1.30 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చి, ఇళ్లు మంజూరు చేశాం. కేజీహెచ్ అభివృద్ధికి చర్యలు చేపట్టాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులను మెరుగుపరిచేందుకు నాడు--నేడు కార్యక్రమాన్ని అమలు చేశాం. ఎన్నో ఏళ్లుగా ఉద్దానం ప్రాంత ప్రజలను వేధిస్తున్న కిడ్నీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాం. కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను తీసుకొచ్చాం. కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో హీర మండలం నుంచి గ్రావిటీ ద్వారా ఉద్దానం వరకు నీరు తీసుకొచ్చాం. ఇందుకోసం రూ.600 కోట్లకు పైగా ఖర్చు చేశాం. ఇంకా గిరిజన విశ్వవిద్యాలయం, గిరిజన ఇంజినీరింగ్ కళాశాల, వైద్య కళాశాలలు వంటి విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేశాం. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, వైద్య కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు.. ఇలా ఏ రంగాన్ని చూసినా మన ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు కనిపిస్తాయి.ందుకే మన హయాంలో చేసిన మంచి మనకు శ్రీరామరక్షగా ఉంటుంది. దేవుడి దయ, ఆశీస్సులు ఎప్పుడూ మనకు అండగా ఉంటాయి.ఎన్నికల సక్రమ నిర్వహణ అనుమానమే: విశాఖపట్నంలో మేయర్, కార్పొరేషన్ వ్యవహారాల్లో చంద్రబాబు వ్యవహరించిన తీరును ప్రజలు గమనించారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన వ్యవస్థలను తమ అధీనంలోకి తీసుకునే ప్రయత్నం చేశారు. వీ ట న్ని ం టి నేపథ్యంలో ఎన్నికలు ఎంతవరకు స్వేచ్ఛగా, సక్రమంగా జరుగుతాయన్న నమ్మకం కలగడం లేదు. అయితే ప్రజాస్వామ్యాన్ని దెబ్బ తీసి, అధికార దుర్వినియోగానికి పాల్పడితే తాత్కాలికంగా ఏదైనా ప్రయోజనం కలగవచ్చేమో కానీ, అది శాశ్వతంగా నిలబడదు.అందుకు ఇదే ఒక ఉదాహరణ: 2019 ఎన్నికలకు ముందు నంద్యాల ఉప ఎన్నికను గుర్తు చేసుకోండి. నా పాదయాత్ర ప్రారంభానికి కొద్ది రోజుల ముందు ఆ ఉప ఎన్నిక జరిగింది. అప్పట్లో అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో జరిగిందో అందరం చూశాం. ఆ ఉప ఎన్నికలో మన పార్టీ ఓడిపోయింది. ఆ తర్వాత నా పాదయాత్ర జరిగింది. దాదాపు ఒకటిన్నర సంవత్సరానికి జరిగిన సాధారణ ఎన్నికల్లో అదే నంద్యాలలో 36 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించాం. రాష్ట్రవ్యాప్తంగా కూడా మన పార్టీ ఘనవిజయం సాధించింది.ప్రజాస్వామ్యంలో అధికార దుర్వినియోగం, పోలీసుల సహాయంతో దౌర్జన్యాలు చేయడం ద్వారా తాత్కాలిక ఫలితాలు సాధించవచ్చేమో కానీ, ప్రజల తీర్పును శాశ్వతంగా అడ్డుకోలేరు.మంచి చేశాం. దానిపైనే ఆధారపడ్డాం: మన ప్రభుత్వ హయాంలో ఏనాడూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయలేదు. పోలీసులను ఉపయోగించుకోలేదు. పోలీసుల మీద ఆధారపడి ఎన్నికలు నిర్వహించలేదు. ప్రజలకు మంచి చేయడంపైనే ఆధారపడ్డాం. బటన్ నొక్కి నేరుగా ప్రజల ఖాతాల్లో సంక్షేమ సొమ్ము జమ చేశాం. కోవిడ్ సమయంలోనూ సాకులు చెప్పకుండా ప్రజలకు అండగా నిలిచాం. అదే చంద్రబాబు ప్రజలకు చేసిందేమీ లేదు కాబట్టి, మొత్తం పోలీసులపై ఆధారపడుతున్నారు.విశాఖను దోచి పెడుతున్నారు: గీతం వర్సిటీ. 55 ఎకరాల భూమి. కబ్జా చేశారు. దాని విలువ కనీసం రూ.5 వేల కోట్లు. దాన్ని అడ్డగోలుగా నచ్చిన వారికి, లోకేష్ తోడల్లుడికి ఇచ్చేశారు. ఆ స్థాయిలో బరి తెగించారు. విశాఖపట్నంలో 99 పైసలకే భూములు కేటాయించడం, గీతం భూముల వ్యవహారం వంటి అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అంత అవినీతి ప్రభుత్వం ఇది. అయితే ఇవి ఊర్కే ఎక్కడికి పోవు. తప్పకుండా చుట్టుకుంటాయి. చేసిన పాపాలు, అక్రమాలు ఎక్కడికి పోవు. కచ్చితంగా అన్నింటికీ బాధ్యత వహించాల్సి ఉంటుంది.కార్యకర్తలకు పార్టీ అండ: స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ ఒక విషయం స్పష్టంగా చెబుతున్నాను. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీకు అన్ని విధాలా అండగా ఉంటుంది. ఎమ్మెల్యే అభ్యర్థుల నుంచి పార్టీ అగ్రనాయకత్వం వరకు, నా వరకు ప్రతి ఒక్కరూ కార్యకర్తలకు తోడుగా ఉంటాం. ఎన్నికల సమయంలో ఎవరైనా అన్యాయానికి పాల్పడితే, ఆ ఘటనల వివరాలను వెంటనే నమోదు చేయండి. ఏ అధికారి, ఏ పోలీసు అధికారి ఏ విధంగా వ్యవహరించారు? ఎలాంటి అన్యాయం జరిగింది? అనే వివరాలను మర్చిపోకముందే డిజిటల్ డైరీలో నమోదు చేయండి.భవిష్యత్తులో వాటిని పరిశీలించి చట్టప్రకారం బాధ్యతను నిర్ధారించేలా చర్యలు తీసుకుంటాం. పోలీసు అధికారులకు ముందుగా విజ్ఞప్తి చేయండి. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ తీర్పును స్వేచ్ఛగా ఇచ్చేలా సహకరించాల్సిన బాధ్యత పోలీసులదే. పోలీసులు తమ ధర్మాన్ని నిర్వర్తించాలి. వారి టోపీపై ఉన్న సింహాలకు మాత్రమే తలవంచాలి. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి అన్యాయం చేయకూడదు.ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి ఎవరైనా అన్యాయానికి పాల్పడితే, వారి చర్యలను డిజిటల్ డైరీలో నమోదు చేయాలి. మన ప్రభుత్వం వచ్చాక ఆ డిజిటల్ డైరీలో నమోదైన అంశాలను పరిశీలించి, చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. జగన్ 2.0లో కార్యకర్తకు అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. కార్యకర్తల ప్రయోజనాలకు అండగా పార్టీ నిలుస్తుంది.విశాఖలో నీటి ఎద్దడి. ప్రభుత్వ వైఫల్యం:విశాఖపట్నంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా విశాఖలో తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూడు రోజులకు ఒకసారి నీరు సరఫరా అయ్యే పరిస్థితి నెలకొంది. పోలవరం ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించాలి. ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తు వరకు నిర్మిస్తే అదనంగా 75 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. అప్పుడు ఆ నీటిని గ్రావిటీ ద్వారా విశాఖపట్నం నుంచి ఉత్తరాంధ్ర ప్రాంతాలకు అందించే వెసులుబాటు కలుగుతుంది. కానీ ప్రాజెక్టు ఎత్తు తగ్గించే నిర్ణయంతో ఆ 75 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని జగన్ విమర్శించారు. అలా ఒకవైపు పోలవరంలో అదనపు నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోతుంటే, మరోవైపు విశాఖపట్నంలో ప్రజలకు మూడు రోజులకోసారి తాగునీరు అందించే పరిస్థితి నెలకొంది.మనం మంచి చేశాం. ప్రజలకు వివరించాలి: మన ఐదేళ్ల పాలనలో విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం, గ్రామస్థాయి పరిపాలనలో తీసుకొచ్చిన మార్పులను ప్రజలకు వివరించాలి. ఉత్తరాంధ్ర అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వ పాలనపై మనం లేవనెత్తుతున్న అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి. ఎన్నికల హామీల అమలు, భూముల కేటాయింపులు, డీఎస్సీ నియామకాలు, తాగునీటి సమస్య, ప్రజాస్వామ్య వ్యవస్థల పనితీరు వంటి అంశాలపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం కూడా ఉంది. ఆ దిశలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేయాలి.చివరగా, పార్టీలో ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే అభ్యర్థుల నుంచి పార్టీ అగ్రనాయకత్వం వరకు అందరూ అండగా ఉంటారని, అలాగే కార్యకర్తల ప్రయోజనాలకు పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని శ్రీ వైయస్ జగన్ వివరించారు.

# శాప్ ఆఫీస్ వద్ద దాడిపై అన్ని ఆధారాలతో గవర్నర్‌కు ఫిర్యాదు చేశాం



### డీఎస్సీ--2025 స్కామ్‌పై సీబీఐ విచారణ జరిపించాలని కోరాం

### :శ్రీ వైయస్ జగన్ వెల్లడి

లోక్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి.శాప్ కార్యాలయం వద్ద వైయస్సార్‌సీపీ నాయకులపై జరిగిన దాడికి సంబంధించి ఆయన గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే డీఎస్సీ--2025లో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు.విజయవాడ:గవర్నర్‌తో భేటీ అనంతరం లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడిన శ్రీ వైయస్ జగన్.ఈ సందర్భంగా శ్రీ వైయస్ జగన్ ఏం మాట్లాడారంటే..:డీఎస్సీ స్కామ్‌లో ఇవీ నాలుగు పాయింట్లు: ఇప్పుడే గవర్నర్‌గారిని కలవడం జరిగింది. గవర్నర్‌గారికి వివరంగా.. సెప్టెంబరు 21న జరిగిన ఘటనపైనే కాకుండా, ఏ విధంగా డీఎస్సీ స్కామ్‌లో యువత నష్టపోయింది అనేది వివరించాము. ఈ వ్యవస్థలో ఒక మార్పు రావాలన్నా, ఈ వ్యవస్థ మీద ప్రజలకు మళ్లీ నమ్మకం రావాలన్నా, ఈ వ్యవస్థలో లోపాలు సవరించాలన్నా డీఎస్సీ స్కామ్‌పై కచ్చితంగా సీబీఐ విచారణ జరగాలి. విద్యా శాఖ మంత్రి రాజీనామా కూడా చేయాలి.దేశ చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా, నాలుగు పాయింట్ల ఆధారంగా డీఎస్సీలో అక్రమాలు చోటు చేసుకున్నాయి.1). మొట్టమొదట రెండు ఫంక్షన్లు ఒకే వ్యక్తి చేతికి అప్పగించడం. ప్రశ్నపత్రం తయారీ, పరీక్ష నిర్వహణ రెండూ ఎస్సీఈఆర్‌టీ డైరెక్టర్‌కు అప్పగించారు. దీంతో స్కామ్ ప్రారంభం అయింది.2). రెండోది మొత్తం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల చేతిలో పెట్టారు. అలా పని చేస్తున్న నవీన్ అనే వ్యక్తికి కృష్ణా జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ వచ్చినా, అతడికి ఉద్యోగం ఇవ్వలేదు. తన పేరు తొలి మెరిట్ లిస్ట్‌లో చూపి, ఆ తర్వాత లిస్ట్‌లో పేరు తొలగించారు.అతడి లాగిన్ ఐడీ బ్లాక్ చేశారు. కాల్ లెటర్ కూడా పంపలేదు. దీంతో అతడు ప్రభుత్వానికి లేఖ రాయడమే కాకుండా, కోర్టుకు కూడా వెళ్లాడు. అంటే ఒక స్కామ్‌ను కవర్ చేయడానికి ఎన్ని అగచాట్లు పడుతున్నారు. అనేది తెలియడంతో పాటు, లీకేజీ వ్యవహారం బట్టబయలైంది.3). స్పోర్ట్స్ కోటా పేరుతో అడ్డగోలుగా జీఓలు ఇచ్చారు. గతంలో ఉన్న జీఓలు రద్దు చేసి కొత్తగా.. జీఓ నెం: 4, 47 అని చెప్పి, రెండు కొత్త జీఓలు తెచ్చి, వాటి ద్వారా పరీక్ష రాయాల్సిన అవసరం లేకుండా ఉద్యోగాలు ఇచ్చారు. ఆ తర్వాత 372 ఉద్యోగాలు ఆ జీఓల పేరుతో ఇచ్చారు. ఆ రిక్రూట్‌మెంట్ పూర్తి కాగానే మళ్లీ మూడు జీఓలు తెచ్చారు. జీఓ నెం: 23, 25, 56 తెచ్చారు. దాని ప్రకారం మళ్లీ పరీక్ష ఉండాలని నిబంధన పెట్టారు. మరి ఇక్కడ 372 మందికి ఎలా ఉద్యోగాలు ఇచ్చారన్న దానికి సమాధానం లేదు.4). ఫేక్ సర్టిఫికెట్లు. ఏరకంగా నారా లోకేష్ తోడల్లుడు, విశాఖ ఎంపీ భరత్ దొంగ సర్టిఫికెట్లు ఇచ్చాడో చూశాం. జరగని గేమ్స్ జరిగినట్లు చూపారు. అలాగే ఏపీ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయిన ఎమ్మెల్యే కూన రవికుమార్.. దాదాపు 38 ఉద్యోగాలకు సంబంధించి, సర్టిఫికెట్లు ఇచ్చారనేది కూడా చెప్పాం. ఇంకాసాఫ్ట్‌బాల్ అసోసియేషన్లకు సంబంధించి కొన్ని జిల్లాలో సెక్రటరీలకు, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చారు అనేవి కూడా



చెప్పాం. బేరసారాల ఆడియో. వీడియో: డీఎస్సీ ఉద్యోగాలకు సంబంధించి బేరసారాలపై ఆడియో, వీడియో కూడా బయటకు వచ్చింది. అందులో క్లియర్‌గా ఫోన్ నెంబర్ కనిపిస్తున్నా, ఆ వ్యక్తి గురించి ఎఫ్ఐఆర్‌లో రాయలేదు. కేవలం సస్పెక్ట్ అని మాత్రమే రాశారు. అరెస్టు కూడా చేయకుండా స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారు. అయినా సీఎం చంద్రబాబు అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారు.శాప్ ఆఫీస్ వద్ద టీడీపీ గుండాల దాడి: సెప్టెంబరు 21న శాప్ ఆఫీస్ వద్ద శాంతియుత నిరసన వ్యక్తం చేస్తామని పార్టీ జిల్లా అధ్యక్షుడు ముందుగానే సమాచారం ఇచ్చారు. అనుమతి కోరుతూ లెటర్ కూడా రాశాడు. కానీ, ఆరోజు ఏం జరిగింది. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎలా కుట్ర చేశారో చూశాం. టీచర్లు కాని టీచర్లను పిలిపించి, ప్యారలల్‌గా ధర్నా చేయించాడు. నిజానికి వారు చదువు చెప్పే గురువులు కాదు. దొంగ సర్టిఫికెట్లతో, ఏ పరీక్ష రాయకుండా ఉద్యోగాలు పొందిన వారు. అందుకే వారు టీచర్లు కానీ టీచర్లు. వారిని పిలిపించి, కావాలని శాప్ ఆఫీస్ వద్ద గొడవ చేయించారు. అంతే కాకుండా టీడీపీ గుండాలను కూడా అక్కడికి రప్పించారు. వారంతా కలిసి మా పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువకులపై దారుణంగా దాడి చేశారు. అసలు వారంతా ఎవరో చూడండి. వీరు గతంలో సాక్షి ఆఫీస్‌పై దాడి చేసింది కూడా వీరే.(అంటూ, ఆ ఫోటోలు మీడియాకు చూపారు)పైగా రివర్స్ కేసులు: శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న మా పార్టీ నాయకులు, కార్యకర్తలు,



నిరుద్యోగ యువకులపై ఆ విధంగా టీడీపీ గుండాలు అంత దారుణంగా దాడి చేసినా, వారిపై ఎలాంటి చర్యలు లేవు. వారిపై కేసులు నమోదు చేయలేదు. అందుకు పూర్తి భిన్నంగా, రివర్స్‌లో మా పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువకులపై కేసు పెట్టారు. ఎంత దారుణంగా ఆ కేసులు పెట్టారంటే.. హత్యాయత్నం కేసులు. ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసులు పెట్టారు. ఇప్పటికే 350 మందిపై కేసులు పెట్టారు. ఆ జాబితా ఇంకా పెరుగుతోంది. ఇంకా రాత్రి వేళల్లో ఇళ్లపై బడి అరెస్టులు చేస్తున్నారు. అంతే అదృష్టవశాత్తూ.. కోర్టులు వాటిని తప్పు పడుతున్నాయి. దీని వల్ల సామాన్యులు బ్రతుకుతున్నారు. మరోవైపు మొన్నటి శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేశారు. వాటిపైనా కోర్టులు స్పందించాయి.శాంతియుత నిరసన వ్యక్తం చేస్తుంటే, రౌడీ షీట్లు ఎలా ఓపెన్ చేస్తారని నిలదీశాయి.మా పోరాటం కొనసాగుతుంది: తప్పు చేసింది మీరు. ప్రశ్నించే హక్కు లేదా? దాన్ని కూడా కాల రాస్తారా? ఇంత దిక్కుమాలిన ప్రభుత్వం ప్రపంచంలోనే ఉండదేమో..మా ఈ యుద్ధం కొనసాగుతుంది.



ఇందులో న్యాయం, ధర్మం తప్పకుండా గెలుస్తుంది.విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి. దీనిపై సీబీఐ విచారణ జరగాలి. కనీసం అప్పుడైనా మన రాష్ట్రంలో పిల్లలకు, నిరుద్యోగులకు పరీక్షల మీద విశ్వాసం ఏర్పడుతుంది. పోటీ పరీక్షలు పారదర్శకంగా జరుగుతాయన్న నమ్మకం కలుగుతుంది. ఆ దిశలో మా డిమాండ్ కొనసాగుతోంది.మీడియా ప్రశ్నలకు బదులిస్తూ..సుప్రీంకోర్టు ఆదేశం ప్రభుత్వానికి చెంపదెబ్బ: జయవాడలో సాయికృష్ణ లాకప్‌డెత్‌కు సంబంధించిన కేసు చూస్తే.. ఏ రకంగా చంద్రబాబు ప్రభుత్వం పిల్లలను వాడుకుంటూ, వారితో గంజాయి అమ్మిస్తూ, వారితో చట్టవిరుద్ధమైన పనులు చేయించారు?. ఇందులో పోలీసులు ఎలా పని చేశారు? ప్రభుత్వం ఎలా అధికార దుర్వినియోగం చేస్తోంది అనేదానికి నిదర్శనం. సాయికృష్ణ లాకప్‌డెత్ కేసులో సుప్రీంకోర్టు ఈరోజు ఇచ్చిన ఆదేశాలు. అవి నిజంగా ఒక చెంపదెబ్బ చంద్రబాబు ప్రభుత్వం మీద.సుప్రీంకోర్టు గట్టిగా మందలిస్తూ.. సీపీ, డీజీపీని కూడా ఎందుకు అక్యూజ్డ్ లిస్టులో చేర్చలేదని నిలదీయడం.. నిజంగా ప్రభుత్వానికి చెంపదెబ్బ.ఒక పిల్లాడిని అరెస్టు చేసి తీసుకొస్తారు. కొట్టి చంపారు. చివరకు శవం కూడా మాయం చేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో, రెడ్‌బుక్ రాజ్యాంగంలో నగరం మధ్యలో ఏ విధంగా దారుణాలు జరుగుతున్నాయి అని చెప్పడంతో పాటు, పోలీసుల అరాచకాలకు ఇవన్నీ నిదర్శనంలా నిలుస్తున్నాయని శ్రీ వైయస్ జగన్ అన్నారు.

## ఏపీసీపీడీసీఎల్‌లో "సేవా సేతు" (పీఎం సూర్య ఘర్) క్యాంపు ప్రారంభం

### క్యాంపును ప్రారంభించిన సీఎండీ పి. పుల్లారెడ్డి




విజయవాడ శ్రీ వార్త న్యూస్ సేవ సేతు క్యాంపును భారత ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో 17 సెప్టెంబర్ నుండి 17 అక్టోబర్ 2026 వరకు నిర్వహించనుంది, ప్రతి డిస్కమ్ పరిధిలో మూడు రోజులపాటు మండలం, జిల్లా స్థాయిలో సేవ సేతు క్యాంపులు నిర్వహించమని ప్రత్యేక ఆదేశాలు ఉన్నాయని సీఎండీ తెలిపారు.పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా గృహ వినియోగదారులు రూఫ్‌టాప్ సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించేందుకు ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో "సేవా సేతు" (పీఎం సూర్య ఘర్) క్యాంపును సీఎండీ పి. పుల్లారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా గృహ వినియోగదారులు తమ ఇళ్లపై సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవడంతో పాటు, పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచేందుకు అవకాశం ఉందని తెలిపారు.క్యాంపులో వినియోగదారులకు పీఎం సూర్య ఘర్ పథకం, రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు విధానం, సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయాలు, దరఖాస్తు ప్రక్రియ తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు. బ్యాంకర్లు, ఎంపానెల్డ్ వెండార్లు, విద్యుత్ అధికారులు సమన్వయంతో వినియోగదారులకు అవసరమైన



సేవలు అందించనున్నారు.పథకానికి సంబంధించిన సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, అర్హులైన వినియోగదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా అవసరమైన సహకారం అందించాలని అధికారులకు సీఎండీ సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఁ హెచ్‌ఆర్‌డీ) టీవీఎస్‌ఎన్ మూర్తి, డైరెక్టర్ టెక్నికల్ మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ ఫైనాన్స్ వెంకటేశ్వర్లు ఇతర ఉన్నతాధికారులు, బ్యాంకర్లు, వెండార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్ పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు



పామర్రు శ్రీ వార్త న్యూస్ మండల పరిషత్తు పాలకవర్గానికి పదవీ కాలం ముగియడంతో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ తాజా మాజీ ఎంపీపీ దాసర అశోక్ కుమార్, అరుమాళ్ళ రమాదేవితో పాటు ఇతర పాలకవర్గ సభ్యులను,ప్రజాప్రతినిధులను దుశ్శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్ల కాలంలో మండల అభివృద్ధికి పాలకవర్గ సభ్యులందరూ అందించిన సహకారం మరువలేనిదని కొనియాడారు. మాజీ లైనప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అధికారుల సమన్వయంతోనే మండలాన్ని ప్రగతి పథంలో నడిపించగలిగామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బొమ్మసాని వెంకట సుబ్బారావు,ఎంపీడీఓ కార్యాలయం ఎఓ పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘంటసాలపాలెం బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వీఆర్‌ఏల సమస్యలు వినతి- త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలి - వీఆర్‌ఏల సంఘం అధ్యక్షులు బాపూజీ....




ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మండల పరిధిలోని ఘంటసాలపాలెం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం బుధవారం అందించారు. వారు మాట్లాడుతూ విఆర్‌ఏ సంఘం రాష్ట్ర వీఆర్‌ఏ అసోసియేషన్ పిలుపుమేరకు వీఆర్‌ఏ సమస్యల వినతి పత్రాన్ని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మా సమస్యలను వినతిపత్రం రూపంలో అందజేయడం జరిగిందన్నారు. వీఆర్‌ఏల సంఘం అధ్యక్షులు బాపూజీ మాట్లాడుతూ వీఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేయాలనీ, అర్హులైన వీఆర్‌ఏలను వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలని, పలు సమస్యలతో కూడిన వినతి పత్రం బాబా సాహెబ్ డా. బి ఆర్ అంబేద్కర్ వినతి పత్రం సమర్పించినట్లు వారు పేర్కొన్నారు.

## జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్న విక్కుర్తి కూటమి నేతలు

### గేర్మీ పండగ జెండా ఊరేగింపులో విక్కుర్తి



అవనిగడ్డ సెప్టెంబర్ 23 శ్రీవార్త ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు బుధవారం అవనిగడ్డ 7వ వార్డులో జెండా చెట్టు వద్ద నిర్వహించిన గేర్మీ పండగ జెండా ఊరేగింపు కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి జెండా ఊరేగింపులో పాల్గొని గేర్మీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు. విక్కుర్తి రాంబాబు. పులిగడ్డ చంద్ర తదితరులు పాల్గొన్నారు,

## బందరులో గోవా షిప్ యార్డు కంపెనీ ఏర్పాటుకు ఏపీ కేబినెట్ ఆమోదం




.మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ మచిలీపట్నంలో గోవా షిప్ యార్డు కంపెనీ ఏర్పాటుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి, రాష్ట్ర కేబినెట్‌కు ధన్యవాదాలు తెలిపారు. గోవా వెలుపల మెగా డిఫెన్స్ ప్రాజెక్టు ఏర్పాటు కావడం హర్షణీయం. కేంద్ర కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ గోవా షిప్‌యార్డ్ కంపెనీ సుమారు రూ.8 వేల కోట్ల భారీ పెట్టుబడితో బందర్ పోర్టు కేంద్రంగా యుద్ధనౌకల తయారీ, మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 3,000 మందికి ప్రత్యక్షంగా, 5,000 మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. మచిలీపట్నం పోర్ట్ పరిధిలో దాదాపు 400 ఎకరాల భూమిని ఈ ప్రాజెక్ట్ కోసం కేటాయించబోతున్నాం. ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్‌కు అవసరమైన అత్యాధునిక యుద్ధనౌకలను గోవా షిప్ యార్డు కంపెనీ తయారు చేస్తుంది. ఇంతటి భారీ ప్రాజెక్టు ఏర్పాటుకు అన్ని రకాల తోడ్పాటు అందించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



ఢిల్లీ: కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. హౌరా- చెన్నై కారిడార్‌లో భాగంగా విశాఖ, విజయవాడ మీదుగా నాలుగు లేన్ల నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ముంబై- చెన్నై కారిడార్‌లో భాగంగా గుంతకల్లు, రేణిగుంట మీదుగా నాలుగు లేన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపింది. అదే విధంగా దేశంలో 7 హై డెన్సిటీ రైల్వే కారిడార్ల అభివృద్ధికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రయాణికుల రద్దీ తగ్గించేందుకు భారతీయ రైల్వేల భారీ ప్రణాళికలో భాగంగా ఢిల్లీ-హౌరా, ఢిల్లీ-ముంబై కారిడార్లకు ప్రాధాన్యం ప్రకటించింది. ఢిల్లీ-చెన్నై మార్గంలో విజయవాడ కీలక స్టేషన్‌గా అదేవిధంగా హౌరా-చెన్నై కారిడార్‌లో విశాఖపట్నం స్టేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొంది. ముంబై-చెన్నై మార్గంలో రేణిగుంట, గుంతకల్ అభివృద్ధి కి ఊతం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ అంశమై రైల్వేశాఖ మంత్రి మాట్లాడుతూ పలు మార్గాల్లో నాలుగో లైన్ పనులు చేపట్టడంతో పాటు మరికొన్ని కారిడార్లు డీపీఆర్, ఆమోద దశలో ఉన్నాయని తెలిపారు. కేంద్ర నిర్ణయాలతో సరుకు రవాణా, ప్రయాణికుల సేవల సామర్థ్యం పెరగనుందని రైళ్ల సమయపాలన మెరుగుపడుతుందని కేంద్రమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీజేపీ ఉద్యమకారుడికి నోటీసులా?

# సీజేఐ సూర్యకాంత్ తీవ్ర ఆగ్రహం



న్యూఢిల్లీ: కాక్రోచ్ జనతా పార్టీ నిరసనల్లో పాల్గొన్న ఒక విద్యార్థికి గ్రేటర్ నోయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసు జారీ చేయడంపై సుప్రీంకోర్టు బుధవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సిజెపి నిరసనలకు సంబంధించి విద్యార్థులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను కొట్టివేస్తూ, భవిష్యత్తులో వారిపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ మేజిస్ట్రేట్ నోటీసు ఎలా ఇస్తారని కోర్టు ప్రశ్నించింది.. తీర్పు స్పష్టంగా ఉన్నప్పటికీ నోటీసు ఎలా ఇస్తారంటూ భారత ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గౌతమ్ బుద్ధ నగర్ జిల్లా మేజిస్ట్రేట్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌ల నుంచి ఈ ఘటనపై వివరణ కోరనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జూలైలో జరిగిన సీజేపీ నిరసనలకు సంబంధించి విద్యార్థులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి తామిచ్చిన ఆదేశాలు స్పష్టంగా ఉన్నప్పటికీ నోటీసు ఎలా జారీ చేస్తారు? మేజిస్ట్రేట్‌కు అంత ధైర్యమా?" అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. గౌతమ్ బుద్ధ యూనివర్సిటీ రెండో సంవత్సరం విద్యార్థి అక్షత్ త్రిపాఠికి సెప్టెంబర్ 4న గ్రేటర్ నోయిడా మేజిస్ట్రేట్ నోటీసు పంపారు. నిరసనల్లో పాల్గొనమని విద్యార్థులను ప్రోత్సహించినట్లు అందులో ఆరోపించారు. (ఈ నోటీసును మరుసటి రోజే ఉపసంహరించు కున్నట్లు కోర్టుకు తెలిపారు). ఇందుకు రూ. 5 లక్షల వ్యక్తిగత బాండ్‌ను అందించాలనికోరారు. అయితే ఆర్టికల్ 142 ప్రత్యేక అధికారాలను ఉపయోగించి, జూలై 20 - 25 మధ్య జబ్రీ నిరసనలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులపై నమోదైన కేసులన్నింటినీ సుప్రీంకోర్టు రద్దు చేసింది. అలాగే కొత్తగా ఎలాంటి చర్యలు తీసుకోకూడదని కూడా స్పష్టం చేసింది. కాగా సీజేఐ సూర్యకాంత్ అనూహ్య వ్యాఖ్యల తరువాత పుట్టుకొచ్చిన సీజేపీ నీట్ ఆందోళన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ముఖ్యంగా జెన్-జీ నుంచి ఈ పోరాటానికి లభించిన ఆదరణ, మద్దతు విశేషంగా నిలిచింది.

# బెజవాడ మేయర్ రేసులో గన్నే ప్రసాద్ పేరు హాట్ టాపిక్..!

మేయర్ అభ్యర్థిత్వంపై రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్న పేరు --- గన్నే ప్రసాద్ ('అన్నా')!



విజయవాడ, సెప్టెంబర్ 23, శ్రీ వార్త న్యూస్:తెలుగుదేశం ఆవిర్భావం నుంచి పార్టీతో సుదీర్ఘ అనుబంధం... సమర్థత.. పార్టీ పట్ల నిబద్ధత.. నాయకత్వం పట్ల విధేయత.. కార్యకర్తలతో అనుబంధం.. ఇవే గన్నే ప్రసాద్ 'అన్నా' రాజకీయ ప్రస్థానానికి ప్రత్యేక గుర్తింపు.పదవుల కంటే పార్టీనే ముందు.. ప్రచారం కంటే కార్యకర్తలతో అనుబంధానికే ప్రాధాన్యత ఇస్తారు.బెజవాడ తో పాటు ఉమ్మడి కృష్ణాజిల్లాలో కీలకమైన నేతగా.. విజయవాడ అర్బన్ ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా పదవుల నిర్వహించారు ఎమ్మెల్యే, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు వంటి పదవులు దక్కకపోయినా.. పదవుల కోసం పట్టుబట్టకుండా పార్టీ కోసం పనిచేసిన నాయకుడిగా గన్నే ప్రసాద్‌కు పార్టీ శ్రేణుల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది.ఇప్పుడు విజయవాడ మేయర్ అభ్యర్థిత్వంపై చర్చ మొదలైన వేళ..ఆశావహుల్లో ఎవరికి అవకాశం?కూటమిలో ఎలాంటి సమీకరణాలు?అధిష్టానం ఎవరిని ఎంపిక చేస్తుంది? అనే ప్రశ్నలు బెజవాడ రాజకీయాల్లో ఆసక్తి రేపుతున్నాయి.ఒక పదవి కోసం కాదు.. తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి, కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడిగా "అన్నా" గన్నే ప్రసాద్ పేరు బెజవాడ రాజకీయాల్లో ప్రత్యేకంగా చర్చ నడుస్తుంది. ఏది ఏమైనా అన్నా కి మేయర్ పదవి ఇచ్చి న్యాయం చేయాలని టిడిపి నాయకులు, విజయవాడ ప్రజల ముక్తకంఠంగా కోరుతున్నారు.

# 9/11 వేళ.. గాల్లోకి లేచిన ఒకేఒక్క విమానం!




సెప్టెంబర్ 11, 2001.. అమెరికా చరిత్రలోనే అత్యంత విషాదకరమైన రోజు. విమానాలను హైజాక్ చేసి అమెరికాపై భీకర దాడులకు పాల్పడింది ఉగ్రసంస్థ అల్‌ఖైదా. అయితే ఆ దాడుల వేళ దేశవ్యాప్తంగా పౌర విమాన రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ఆకాశం దాదాపు నిర్మానుష్యంగా మారింది. కానీ.. ఆ భయానక పరిస్థితుల్లోనూ ఓ విమానానికి ప్రత్యేక అనుమతితో గాల్లోకి ఎగిరింది.

సెప్టెంబర్ 9/11 దాడుల తర్వాత.. అనంతరం అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఫీూూ) దేశవ్యాప్తంగా పౌర విమానాలను నేలకే పరిమితం చేసింది. అమెరికా చరిత్రలో ఇలాంటి దేశవ్యాప్త పౌర విమానాల నిలిపివేత ఇదే తొలిసారి. అయితే ఆనాడు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా.. సైనిక, అత్యవసర వైద్య విమానాలే తిరిగాయి. ఈ క్రమంలో.. ఎఫ్ఏఏకు ఓ ఎమర్జెన్సీ కాల్ వచ్చింది. ఫ్లోరిడాకు చెందిన స్నేక్ ఎక్స్‌పర్ట్ లారెన్స్ వాన్ సెర్టిమా.. ఒక ఇన్‌లాండ్ టైపాన్ పామును తిరిగి దాని బోనులో పెట్టే ప్రయత్నం చేయగా అది ఆయన బొటనవేలిని కాటేసింది. ఆస్ట్రేలియాకు చెందిన ఇన్‌లాండ్ టైపాన్ అనేది అత్యంత విషపూరితమైన పాముల్లో ఒకటి. కాటు తర్వాత ఆయన పరిస్థితి వేగంగా విషమించింది. స్పృహ కోల్పోవడంతోపాటు కళ్ల నుంచి, చెవుల నుంచి, నోటి నుంచి రక్తస్రావం మొదలైంది. మయామిలోని వైద్యులు అందుబాటులో ఉన్న యాంటీవెనమ్‌తో చికిత్స ప్రారంభించారు. అయితే అది సరిపోలేదు. ఇన్‌లాండ్ టైపాన్ విషానికి ప్రత్యేకంగా ఉపయోగించే యాంటీవెనమ్ అవసరమైంది. ఆ మందు అప్పట్లో న్యూయార్క్, శాన్‌డియాగోలోని జంతుప్రదర్శనశాలల్లో మాత్రమే లభ్యమవుతోంది. 9/11 దాడులతో న్యూయార్క్ పూర్తిగా కల్లోలంలో ఉండటంతో.. వైద్య బృందం దృష్టి శాన్‌డియాగోపై పడింది. వాన్ సెర్టిమా పరిస్థితి మరింత విషమించడంతో వైద్య, అగ్నిమాపక అధికారులు విమాన ప్రయాణానికి ప్రత్యేక అనుమతి కోరారు. గంటలపాటు చర్చల అనంతరం ఫీూూ అనుమతించింది. 2001 సెప్టెంబర్ 12న శాన్‌డియాగో నుంచి ఒక చిన్న లియర్‌జెట్ బయలుదేరింది. విమానం అమెరికా మీదుగా ప్రయాణిస్తుండగా రెండు ఫైటర్ జెట్లు దానికి ఎస్కార్ట్‌గా వెళ్లాయి. శాన్‌డియాగో నుంచి తెచ్చిన అదనపు యాంటీవెనమ్ మయామికి చేరిన తర్వాత వైద్యులు వెంటనే వాన్ సెర్టిమాకు అందించారు. చికిత్సకు స్పందించిన ఆయన చివరకు ప్రాణాలతో బయటపడ్డారు. రెండు రోజుల తర్వాత టీవీ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. పాముదేం తప్పు లేదు..తన నిర్లక్ష్యమే కారణమంటూ ఓ స్టేట్‌మెంట్ ఇచ్చారాయన.

### అమెరికా చరిత్రలో చీకటి రోజు

సెప్టెంబర్ 9, 2001.. 19 మంది ఆల్‌ఖైదా ఉగ్రవాదులు నాలుగు వాణిజ్య విమానాలను హైజాక్ చేశారు. రెండు విమానాలను న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ ట్విన్ టవర్స్‌ను ఢీకొట్టించారు. మూడో విమానాన్ని వాషింగ్టన్ సమీపంలోని పెంటగాన్‌పైకి దించారు. నాలుగో విమానం ఫ్లైట్ 93ను ప్రయాణికులు తిరగబడటంతో పెన్సిల్వేనియాలోని ఖాళీ ప్రదేశంలో కూల్చివేశారు. ఉదయం 8.46 గంటలకు అమెరికన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 11 ఉత్తర టవర్‌ను ఢీకొట్టింది. 9.03 గంటలకు యునైటెడ్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 175 దక్షిణ టవర్‌ను ఢీకొట్టింది. 9.37 గంటలకు అమెరికన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 77 పెంటగాన్‌ను ఢీకొట్టింది. 10.03 గంటలకు ఫ్లైట్ 93 పెన్సిల్వేనియాలో కూలిపోయింది. కొద్దిసేపటికే ట్విన్ టవర్స్ రెండూ కుప్పకూలాయి.

### దాదాపు 3 వేల మంది బలి..

9/11 దాడుల్లో 2,977 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో న్యూయార్క్‌లో 2,753 మంది, పెంటగాన్‌లో 184 మంది, ఫ్లైట్ 93లో 40 మంది ఉన్నారు. 90కుపైగా దేశాలకు చెందిన ప్రజలు బాధితుల్లో ఉన్నారు. ఈ దాడులకు బాధ్యులు ఆల్‌ఖైదాకు చెందిన 19 మంది హైజాకర్లు. వారంతా ఆల్‌ఖైదా శిక్షణ పొందినవారేనని ఎఫ్‌బీఐ దర్యాప్తులో తేలింది. ఈ దాడుల వెనుక ఆల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ ఉన్నట్లు దర్యాప్తు నిర్ధారించింది. బిన్ లాడెన్ 2011 మే 2న పాకిస్థాన్‌లోని అబ్బొట్టాబాద్‌లో అమెరికా ప్రత్యేక దళాల ఆపరేషన్‌లో హతమయ్యాడు.

# నీటి కొరతతో సౌదీ అరేబియా ఏం చేసిందో తెలుసా?



ఎటు చూసినా ఎడారి.. మండే ఎండలు.. ఏడాదికి 100 మిల్లీమీటర్ల కంటే తక్కువ వర్షపాతం.. శాశ్వత నదులు కూడా లేవు. అయినా సౌదీ అరేబియాలో 3.7 కోట్లకుపైగా జనాభా రోజువారీ అవసరాలకు నీటిని పొందుతోంది. మరి చుక్క నీటి కోసం కూడా ప్రకృతిపై ఆధారపడలేని ఈ దేశం.. కోట్లాది మందికి నీటిని ఎలా అందిస్తోంది? ఎడారి మధ్యలో ఇంత భారీ జలవ్యవస్థను ఎలా నిర్మించింది? సౌదీ అరేబియాలోని తీర ప్రాంతాల్లో భారీ డీశాలినేషన్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. సముద్రం నుంచి నీటిని తీసుకొచ్చి, అందులోని ఉప్పు, మలినాలను తొలగించి మంచినీటిగా మారుస్తారు. అనంతరం ఈ నీటిని భారీ పైప్‌లైన్ల ద్వారా వందల కిలోమీటర్ల దూరంలోని నగరాలు, జనావాసాలకు తరలిస్తారు. అంటే.. సహజంగా ప్రవహించే నదులు లేకపోయినా, విస్తారమైన ప్రాంతాలకు నీటిని చేరవేసే ఓ 'కృత్రిమ నదీ వ్యవస్థ'ను నిర్మించుకున్నట్టే. మరి సముద్రపు ఉప్పునీరు అసలు తాగునీటిగా ఎలా మారుతుంది? ఎడారి, కొండలు, రాళ్లను దాటుకుంటూ ఈ నీరు వందల కిలోమీటర్లు ఎలా ప్రయాణిస్తుంది? ఇందుకోసం సౌదీ నిర్మించిన భారీ పైప్‌లైన్లు, అత్యాధునిక శుద్ధి వ్యవస్థ ఎలా పనిచేస్తాయన్నది ఆసక్తికరం.

### భారీ పైప్‌లైన్ల నిర్మాణం

ఈ నీటి రవాణాకు ఉపయోగించే పైప్‌లైన్లు సాధారణమైనవి కావు. ఎడారి వేడి, ఇసుక తుపాన్లు, నేలలోని ఒత్తిడిని తట్టుకునేలా హై-స్ట్రెంగ్త్ కార్బన్ స్టీల్‌తో వీటిని తయారు చేస్తారు. దాదాపు 1.8 మీటర్ల వ్యాసంతో ఉండే భారీ పైపులను 12 నుంచి 18 మీటర్ల పొడవైన సెక్షన్లుగా తయారు చేసి, ప్రత్యేక ట్రక్కుల్లో ఎడారి ప్రాంతాలకు తరలిస్తారు. పైపులకు తుప్పు పట్టకుండా ప్రత్యేక కోటింగ్ వేసి, అల్ట్రాసోనిక్ పరీక్షలు నిర్వహించిన తర్వాతే వినియోగిస్తారు.

### ఇసుక.. రాళ్లు.. కొండలు దాటుతూ

తీర ప్రాంతం నుంచి అంతర్భాగాలకు పైప్‌లైన్ వేయడం మరో భారీ సవాలు. ముందుగా ఉూా, ఆధునిక సర్వే పరికరాలతో మార్గాన్ని నిర్ణయిస్తారు. కదిలే ఇసుక దిబ్బలు, అస్థిరమైన భూభాగాలను వీలైనంత వరకు తప్పించుకుంటారు. రాళ్లు, కొండలు ఎదురైతే నియంత్రిత పేలుళ్లతో వాటిని తొలగించి లోతైన కాలువలు తవ్వుతారు. అందులో పైపులను అమర్చి.. ఒక్కో సెక్షన్‌ను మరొకదానితో అనుసంధానిస్తూ వేల కిలోమీటర్ల నెట్‌వర్క్‌ను నిర్మించారు.

### అసలు నీరు ఎక్కడి నుంచి?

ఇదంతా ఒక ఎత్తయితే.. అసలు నీటి వనరు సముద్రమే. తీరానికి వందల మీటర్ల దూరంలో భారీ ఇన్‌టేక్ పైపులను ఏర్పాటు చేసి సముద్రపు నీటిని ప్లాంట్లలోకి తీసుకొస్తారు. కొన్ని పైపులు రోజుకు కోట్ల లీటర్ల నీటిని తరలించే సామర్థ్యం కలిగి ఉంటాయి. చేపలు, పీతలు, జెల్లీ ఫిష్ వంటి సముద్ర జీవులు లోపలికి రాకుండా ప్రత్యేక స్క్రీన్లను ఏర్పాటు చేస్తారు.

### ఉప్పునీరు.. మంచినీరుగా ఎలా?

మొదట సముద్రపు నీటిని ఇసుక ఫిల్టర్ల ద్వారా శుద్ధి చేస్తారు. ఫెరిక్ క్లోరైడ్, సోడియం హైపోక్లోరైట్ వంటి రసాయనాలతో మలినాలను ఒకచోట చేర్చి తొలగిస్తారు. ఆ తర్వాత 1--5 మైక్రాన్ల పరిమాణంలో ఉన్న సూక్ష్మ కణాలను కూడా పట్టుకునే కార్ట్రిడ్జ్ ఫిల్టర్ల ద్వారా నీటిని పంపిస్తారు. అసలు కీలక ప్రక్రియ రివర్స్ ఆస్మోసిస్ . దాదాపు 60 బార్ ఒత్తిడితో సముద్రపు నీటిని ప్రత్యేక మెంబ్రేన్‌ల గుండా పంపుతారు. నీటి అణువులు మాత్రమే మెంబ్రేన్‌ను దాటుతుండగా.. ఉప్పు, ఇతర మలినాలు వెనుకే మిగిలిపోతాయి. అవసరమైతే మరోసారి ూా ప్రక్రియ నిర్వహించి మరింత శుద్ధి చేస్తారు.

### శుద్ధి చేశాక మళ్లీ ఖనిజాలే!

అయితే పూర్తిగా శుద్ధి చేసిన నీటిలో సహజంగా ఉండే కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు చాలా తక్కువగా ఉంటాయి. దీంతో నీటికి అవసరమైన ఖనిజాలను మళ్లీ కలుపుతారు. పీహెచ్ స్థాయిని కూడా సరిచేసి.. తాగేందుకు అనువుగా మారుస్తారు.

### ఖర్చు భారీ.. అవసరం తప్పనిసరి

ఇంత భారీ నీటి వ్యవస్థను నిర్మించడం అంత చౌక కాదు. ఒక్క కిలోమీటర్ పైప్‌లైన్ నిర్మాణానికే మిలియన్ల డాలర్లు ఖర్చవుతాయి. భారీ డీశాలినేషన్ ప్లాంట్లకు వందల మిలియన్ల డాలర్ల పెట్టుబడులు అవసరం. నీటి ఉత్పత్తి ఖర్చు కూడా సాంకేతికత, విద్యుత్ ధరలు, ప్లాంట్ సామర్థ్యాన్ని బట్టి గణనీయంగా ఉంటుంది. అయినా సౌదీకి మరో మార్గం పెద్దగా లేదు. నదులు లేని దేశం.. తక్కువ వర్షపాతం.. విస్తారమైన ఎడారి. అందుకే సముద్రాన్నే నీటి వనరుగా మార్చుకుని.. వందల కిలోమీటర్ల పైప్‌లైన్లతో ఆ నీటిని ఎడారి మధ్యనున్న నగరాలకు చేరుస్తోంది. సహజంగా లేని నదులకు బదులుగా ఇంజినీరింగ్‌తో కృత్రిమ జలధారను సృష్టించుకుంది.

# ట్రంప్ వార్నింగ్.. ఇరాన్‌కు కటీఫ్ చెప్పాల్సిందేనా?




ఇరాన్‌పై అమెరికా ఆంక్షల ఉచ్చు మరింత బిగుస్తోంది. ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలు కొనసాగించే దేశాలు వెంటనే వాటిని తగ్గించుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఇరాన్‌ను ఆర్థికంగా ఒంటరిని చేసి.. చివరకు అమెరికాతో చర్చలు, ఒప్పందానికి దిగేలా ఒత్తిడి చేయడమే వాషింగ్టన్ వ్యూహంగా కనిపిస్తోంది. అయితే ఈ హెచ్చరికలకు ఇరాన్ ప్రధాన భాగస్వాములైన చైనా, రష్యా ఎంతవరకు తలొగ్గుతాయన్నది ఇప్పుడు కీలకంగా మారింది. అదే సమయంలో ఈ పరిణామం భారత్‌కు మాత్రం కొత్త చిక్కును తెచ్చిపెట్టింది. ఒకవైపు అమెరికాతో వేగంగా బలపడుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యం.. మరోవైపు ఇరాన్‌తో భారత్‌కు ఉన్న చారిత్రక, వాణిజ్య, వ్యూహాత్మక బంధం. ఈ రెండింటినీ సమతుల్యం చేయడం ఢిల్లీకి సవాల్‌గా మారింది. ముఖ్యంగా ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలు కొనసాగించే దేశాలపై సెకండరీ ఆంక్షలు విధించే అవకాశం ఉందన్న హెచ్చరిక నేపథ్యంలో.. భారత్ ఎంతవరకు అమెరికా ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుంటుందన్నదే ఆసక్తికరంగా మారింది. అయితే ఇది భారత్‌కు పూర్తిగా కొత్త పరిస్థితి కాదు.

### రష్యా విషయంలో వెనక్కి తగ్గని ఢిల్లీ

ఉక్రెయిన్ సంక్షోభం తర్వాత రష్యాపై అమెరికా, పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించినప్పటికీ.. భారత్ మాస్కోతో సంబంధాలను పూర్తిగా తెంచుకోలేదు. ముఖ్యంగా దేశీయ ఇంధన అవసరాలను దృష్టిలో పెట్టుకుని రష్యా నుంచి భారీగా క్రూడ్ కొనుగోళ్లను కొనసాగించింది. 2026 జూన్‌లో రష్యా చమురు భారత్ మొత్తం క్రూడ్ దిగుమతుల్లో సగానికి పైగా వాటా సాధించినట్లు రాయిటర్స్ డేటా పేర్కొంది. అంటే అమెరికా ఒత్తిడి ఉన్నప్పటికీ జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ కొనసాగించింది. అయితే ఇరాన్ విషయంలో సమీకరణాలు కొంత భిన్నంగా ఉన్నాయి.

### ఇప్పటికే భారీగా తగ్గిన వాణిజ్యం

భారత్--ఇరాన్ ద్వైపాక్షిక వాణిజ్యం గతంతో పోలిస్తే భారీగా క్షీణించింది. 2018--19లో దాదాపు 17 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యం.. 2025--26లో సుమారు 1.6 బిలియన్ డాలర్లకు పడిపోయింది. భారత్ ప్రధానంగా ఇరాన్‌కు బియ్యం, టీ, ఔషధాలు తదితర వస్తువులను ఎగుమతి చేస్తోంది. అమెరికా ఆంక్షలు మరింత కఠినతరం కావడం, యూఏఈ వంటి మార్గాల ద్వారా చెల్లింపులు, రీ-ఎగుమతులపై ఆంక్షల ప్రభావం పెరగడం భారత ఎగుమతిదారులకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంది. ముఖ్యంగా బాస్మతి, టీ, ఫార్మా రంగాలపై ప్రభావం పడొచ్చు. అయితే ఇరాన్‌తో వాణిజ్యం ఇప్పటికే పరిమిత స్థాయికి చేరినందున.. భారత్ మొత్తంగా ఎదుర్కొనే ఆర్థిక దెబ్బ కంటే, కొన్ని రంగాల్లోని ఎగుమతిదారులపై ప్రభావమే ఎక్కువగా ఉండొచ్చు.

### చమురు కంటే పెద్ద ముప్పు.. హర్ముజ్

భారత్‌కు ఇరాన్ విషయంలో అసలు ఆందోళన కేవలం ఆ దేశం నుంచి ఎంత చమురు కొనుగోలు చేస్తున్నామన్నది కాదు.. హర్ముజ్ జలసంధి. ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన ఈ మార్గంలో ఉద్రిక్తత పెరిగితే అంతర్జాతీయ చమురు ధరలు ఒక్కసారిగా ఎగిసే అవకాశం ఉంది. చమురు దిగుమతులపై అధికంగా ఆధారపడే భారత్‌లో దీనివల్ల దిగుమతి బిల్లు పెరగడంతో పాటు రూపాయి, ద్రవ్యోల్బణంపై ఒత్తిడి పెరగొచ్చు. అయితే తాజా అమెరికా ఆంక్షల ప్రకటన తర్వాత వెంటనే చమురు ధరలు పెరగలేదు. ఆంక్షలు ఇరాన్‌పై ఒత్తిడిని పెంచి, చివరకు దౌత్యపరమైన పరిష్కారానికి దారితీయవచ్చన్న అంచనాలు కూడా మార్కెట్లలో కనిపించాయి. సోమవారం బ్రెంట్ క్రూడ్ ధర 2.35 శాతం తగ్గి 92.17 డాలర్ల వద్ద ముగిసింది.

### చాబహార్‌ను వదులుకోవడం అంత సులభమా?

ఇరాన్‌తో భారత్ సంబంధాల్లో చాబహార్ పోర్టు మరో కీలక అంశం. పాకిస్థాన్‌ను దాటకుండా అఫ్గానిస్థాన్, మధ్య ఆసియాకు చేరుకునే మార్గంగా ఇది భారత్‌కు వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగి ఉంది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో చాబహార్‌లో భారత కార్యకలాపాలు కొనసాగించడం సవాల్‌గా మారుతున్నప్పటికీ.. ఇరాన్‌తో పూర్తిగా సంబంధాలు తెంచుకుంటే ఈ కీలక కనెక్టివిటీ మార్గంపై భారత్ తన ప్రభావాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే ఇరాన్ భారత్‌కు కేవలం వాణిజ్య భాగస్వామి మాత్రమే కాదు.. పశ్చిమాసియాలో వ్యూహాత్మక భాగస్వామి కూడా.

### మరి మోదీ సర్కార్ ఏం చేస్తుంది?

ప్రస్తుతానికి భారత్‌పై అమెరికా నేరుగా ఆంక్షలు విధించలేదు. తాజా చర్యల్లో భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న నిర్ణయం కూడా కనిపించలేదు. దీంతో ఢిల్లీకి ఇంకా కొంత దౌత్యపరమైన వెసులుబాటు ఉంది. అమెరికాతో సంబంధాలను దెబ్బతీయకుండా.. అదే సమయంలో ఇరాన్‌తో అవసరమైన వ్యూహాత్మక ప్రయోజనాలను కాపాడుకోవడం భారత్ ముందున్న వాస్తవిక మార్గంగా కనిపిస్తోంది. రష్యా విషయంలో అనుసరించినట్టుగా జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూనే, ఆంక్షల పరిధిలోకి వెళ్లకుండా సంబంధాలను పరిమిత స్థాయిలో కొనసాగించే ప్రయత్నం చేయొచ్చు.

### కటీఫ్ కాదు.. కత్తిమీద సాము!

కాబట్టి ప్రస్తుత పరిస్థితుల్లో "ఇరాన్‌కు భారత్ కటీఫ్ చెబుతుంది" అనుకోవడం తొందరపాటు అంచనా. అదే సమయంలో అమెరికా హెచ్చరికలను పూర్తిగా విస్మరించి ఇరాన్‌తో యథావిధిగా ఆర్థిక సంబంధాలు కొనసాగించడం కూడా ఢిల్లీకి అంత సులభం కాదు. వాణిజ్యం ఇప్పటికే గణనీయంగా తగ్గిపోయింది. చమురు విషయంలో భారత్‌కు ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలున్నాయి. కానీ చాబహార్, మధ్య ఆసియా కనెక్టివిటీ, పశ్చిమాసియాలో వ్యూహాత్మక ప్రయోజనాలు, హర్ముజ్ భద్రత వంటి అంశాలను ఒక్కసారిగా పక్కన పెట్టడం సాధ్యం కాదు. అందుకే భారత్ ముందున్న మార్గం 'ఇరాన్‌కు కటీఫ్' కంటే.. 'అమెరికా ఆంక్షలకు చిక్కకుండా ఇరాన్‌తో అవసరమైన సంబంధాలను కొనసాగించడం' అయ్యే అవకాశమే ఎక్కువ. రష్యా విషయంలో అమెరికా ఒత్తిడిని తట్టుకుని జాతీయ ప్రయోజనాలను కాపాడుకున్న భారత్.. ఇప్పుడు ఇరాన్ విషయంలోనూ అదే వ్యూహాన్ని అనుసరిస్తుందా? లేక అమెరికాతో పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి మరింత ప్రాధాన్యం ఇస్తుందా? ఈ సమతుల్యమే మోదీ సర్కార్‌కు అసలు పరీక్ష.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



ఢిల్లీ: కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. హౌరా- చెన్నై కారిడార్‌లో భాగంగా విశాఖ, విజయవాడ మీదుగా నాలుగు లేన్ల నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ముంబై- చెన్నై కారిడార్‌లో భాగంగా గుంతకల్లు, రేణిగుంట మీదుగా నాలుగు లేన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపింది. అదే విధంగా దేశంలో 7 హై డెన్సిటీ రైల్వే కారిడార్ల అభివృద్ధికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రయాణికుల రద్దీ తగ్గించేందుకు భారతీయ రైల్వేల భారీ ప్రణాళికలో భాగంగా ఢిల్లీ-హౌరా, ఢిల్లీ-ముంబై కారిడార్లకు ప్రాధాన్యం ప్రకటించింది. ఢిల్లీ-చెన్నై మార్గంలో విజయవాడ కీలక స్టేషన్‌గా అదేవిధంగా హౌరా-చెన్నై కారిడార్‌లో విశాఖపట్నం స్టేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొంది. ముంబై-చెన్నై మార్గంలో రేణిగుంట, గుంతకల్ అభివృద్ధి కి ఊతం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ అంశమై రైల్వేశాఖ మంత్రి మాట్లాడుతూ పలు మార్గాల్లో నాలుగో లైన్ పనులు చేపట్టడంతో పాటు మరికొన్ని కారిడార్లు డీపీఆర్, ఆమోద దశలో ఉన్నాయని తెలిపారు. కేంద్ర నిర్ణయాలతో సరుకు రవాణా, ప్రయాణికుల సేవల సామర్థ్యం పెరగనుందని రైళ్ల సమయపాలన మెరుగుపడుతుందని కేంద్రమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీజేపీ ఉద్యమకారుడికి నోటీసులా?
# సీజేఐ సూర్యకాంత్ తీవ్ర ఆగ్రహం



న్యూఢిల్లీ: కాక్రోచ్ జనతా పార్టీ నిరసనల్లో పాల్గొన్న ఒక విద్యార్థికి గ్రేటర్ నోయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసు జారీ చేయడంపై సుప్రీంకోర్టు బుధవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సిజెపి నిరసనలకు సంబంధించి విద్యార్థులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను కొట్టివేస్తూ, భవిష్యత్తులో వారిపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ మేజిస్ట్రేట్ నోటీసు ఎలా ఇస్తారని కోర్టు ప్రశ్నించింది.. తీర్పు స్పష్టంగా ఉన్నప్పటికీ నోటీసు ఎలా ఇస్తారంటూ భారత ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గౌతమ్ బుద్ధ నగర్ జిల్లా మేజిస్ట్రేట్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌ల నుంచి ఈ ఘటనపై వివరణ కోరనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జూలైలో జరిగిన సీజేపీ నిరసనలకు సంబంధించి విద్యార్థులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి తామిచ్చిన ఆదేశాలు స్పష్టంగా ఉన్నప్పటికీ నోటీసు ఎలా జారీ చేస్తారు? మేజిస్ట్రేట్‌కు అంత ధైర్యమా?" అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. గౌతమ్ బుద్ధ యూనివర్సిటీ రెండో సంవత్సరం విద్యార్థి అక్షత్ త్రిపాఠికి సెప్టెంబర్ 4న గ్రేటర్ నోయిడా మేజిస్ట్రేట్ నోటీసు పంపారు. నిరసనల్లో పాల్గొనమని విద్యార్థులను ప్రోత్సహించినట్లు అందులో ఆరోపించారు. (ఈ నోటీసును మరుసటి రోజే ఉపసంహరించు కున్నట్లు కోర్టుకు తెలిపారు). ఇందుకు రూ. 5 లక్షల వ్యక్తిగత బాండ్‌ను అందించాలనికోరారు. అయితే ఆర్టికల్ 142 ప్రత్యేక అధికారాలను ఉపయోగించి, జూలై 20 - 25 మధ్య జబీూ నిరసనలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులపై నమోదైన కేసులన్నింటినీ సుప్రీంకోర్టు రద్దు చేసింది. అలాగే కొత్తగా ఎలాంటి చర్యలు తీసుకోకూడదని కూడా స్పష్టం చేసింది. కాగా సీజేఐ సూర్యకాంత్ అనూహ్య వ్యాఖ్యల తరువాత పుట్టుకొచ్చిన సీజేపీ నీట్ ఆందోళన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ముఖ్యంగా జెన్-జీ నుంచి ఈ పోరాటానికి లభించిన ఆదరణ, మద్దతు విశేషంగా నిలిచింది.

# అదేగనక జరిగితే లోకేశ్ జైలుకే: వరుదు కల్యాణి



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీని తిట్టడమే టీడీపీ నేతల పనా? అని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మండిపడ్డారు. తాడేపల్లిలో ఆమె బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. తప్పుడు ఆరోపణలు చేయడం, పారిపోవడం టీడీపీ నేతలకే చెల్లిందని ఆమె విమర్శించారు. టీడీపీ నేతలు ఆధారాలు చూపించరని, దూషణలు మాత్రం చేస్తారని వరుదు కల్యాణి అన్నారు. డీఎస్సీలో అక్రమాలకు సమాధానాలు చెప్పకుండా పారిపోతున్నారని చెప్పారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీ చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యేలతో ప్రెస్‌మీట్ పెట్టించి పచ్చి అబద్ధాలు చెప్పించారని తెలిపారు. డీఎస్సీలో అక్రమాలు చేయకపోతే సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. నారా వారి పాలన నకిలీ సర్టిఫికెట్ల పాలన అని ఆమె అన్నారు.

### ఆ స్థాయిలో భారీ స్కాం..

"డీఎస్సీలో విచారణ జరిగితే లోకేశ్ జైలుకే. ఆ స్థాయిలో భారీ స్కాం జరిగింది. స్కాంపై కూటమి నేతలు నోరు మెదపటం లేదు. సవాల్ చేసిన నేతలంతా ఇప్పుడెందుకు పారిపోయారు. టైం, డేట్ చెప్తే మేము చర్చకు రావటానికి సిద్ధమే. స్పోర్ట్స్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిని కూడా చర్చకు తీసుకురావాలి. డీఎస్సీ పరీక్ష రాయకుండా ఉద్యోగాలు ఇవ్వటం స్కాం కాదా? రూ.3 లక్షలకు 120 ప్రశ్నలు అమ్ముకోవటం స్కాం కాదా? రూ.20 లక్షల చొప్పున ఉద్యోగం అమ్ముకోవడం స్కాం కాదా? టెట్ లేని ప్రభాకర్ గౌడ్ కు ఉద్యోగం ఇవ్వటం స్కాం కాదా? ఫేక్ జూడో సర్టిఫికేట్లు తెచ్చిన వారికి ఉద్యోగం ఇవ్వటం స్కాం కాదా? వీటన్నిటిపై విచారణ జరగాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద లేదా? సీబీఐ విచారణ జరిగితే లోకేశ్ జైలుకు వెళ్లక తప్పదు. ఆ భయంతోనే సీబిఐతో విచారణ జరపటం లేదన్నది వాస్తవం కాదా? లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారు. ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు తెచ్చుకున్న వారి దగ్గర టీడీపీ నేతలు తమ పిల్లలకు చదువు చెప్పిస్తారా? లోకేశ్ చేసిన తప్పులను కవర్ చేయలేక మహిళా అధికారులు ఇబ్బందులు పడ్డారు. ఫేక్ ప్రచారం చేయటం ఎలాగో చంద్రబాబు, లోకేశ్ ట్రైనింగ్ ఇచ్చారు. అందుకే పార్టీ నేతలంతా బయటకు వచ్చి డీఎస్సీలో అక్రమాలు జరగలేదంటూ కబుర్లు చెప్పారు" అని వరుదు కల్యాణి అన్నారు.

# గవర్నర్ ఇవే అడిగారు: కేటీఆర్



హైదరాబాద్: రాష్ట్రంలో శాంతి భద్రతలపై గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. బుధవారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు.. అసెంబ్లీ ఘటనలో పోలీసుల తీరుపై ఫిర్యాదు చేశారు. అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపించేలా పాలన కొనసాగుతుందన్నారు. "రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశాం. వెయ్యి రోజుల పాలన వైఫల్యాలు, యూరియా కొరత, రైతు బీమా, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసినందుకు గవర్నర్‌కు ఫిర్యాదు చేశాం. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యపై ఫిర్యాదు చేశామని కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీ నల్ల టీ షర్ట్ వేసుకున్నట్టే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బ్లాక్ టీ షర్ట్ వేసుకున్నాము. బ్లాక్ టీ షర్ట్ తో అసెంబ్లీకి వెళ్తుంటే మమ్మల్ని పోలీసులు అడ్డుకున్నారు." అని కేటీఆర్ మండిపడ్డారు. "మాజీ హోం శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మగ పోలీసులు గొంతు పట్టుకున్నారు. మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకొని లాగారు. దాడి చేసి మా పైనే ఉల్టా కేసులు పెడుతున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ చావు కోరుకున్నారు. వేముల వీరేశం, కుంభం అనిల్‌రెడ్డి, నర్సారెడ్డి ఎర్రవల్లి ఫాం హౌస్ దగ్గరకు వచ్చారు. వేల మంది కాంగ్రెస్ గూండాలను ఎర్రవల్లి ఫాం హౌస్‌పై దాడి చేసేందుకు ఉసిగొల్పారు. మేము అనని మాటలను అన్నట్టు స్పీకర్‌కు ఆపాదించారు. దళిత స్పీకర్ అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలే స్పీకర్‌ను అవమానిస్తున్నారు. ..శాసన సభ కాదు.. దుశ్శాసన సభలా మార్చారు. చావు డప్పు ఎప్పుడు కొడతారో.. మనందరికీ తెలుసు. ఎర్రవల్లి ఫాం హౌస్ దగ్గర చావు డప్పు కొట్టారు. అసెంబ్లీ బయట జరిగిన ఘటనపై సీఎస్ డీజీపీని పిలిపించి మాట్లాడుతానని గవర్నర్ హామీ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు మంచివి కాదని గవర్నర్ మాతో చెప్పారు." అని కేటీఆర్ వివరించారు.

# 9/11 వేళ.. గాల్లోకి లేచిన ఒకేఒక్క విమానం!




సెప్టెంబర్ 11, 2001.. అమెరికా చరిత్రలోనే అత్యంత విషాదకరమైన రోజు. విమానాలను హైజాక్ చేసి అమెరికాపై భీకర దాడులకు పాల్పడింది ఉగ్రసంస్థ అల్‌ఖైదా. అయితే ఆ దాడుల వేళ దేశవ్యాప్తంగా పౌర విమాన రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ఆకాశం దాదాపు నిర్మానుష్యంగా మారింది. కానీ.. ఆ భయానక పరిస్థితుల్లోనూ ఓ విమానానికి ప్రత్యేక అనుమతితో గాల్లోకి ఎగిరింది.

సెప్టెంబర్ 9/11 దాడుల తర్వాత.. అనంతరం అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఫీూూ) దేశవ్యాప్తంగా పౌర విమానాలను నేలకే పరిమితం చేసింది. అమెరికా చరిత్రలో ఇలాంటి దేశవ్యాప్త పౌర విమానాల నిలిపివేత ఇదే తొలిసారి. అయితే ఆనాడు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా.. సైనిక, అత్యవసర వైద్య విమానాలే తిరిగాయి. ఈ క్రమంలో.. ఎఫ్ఏఏకు ఓ ఎమర్జెన్సీ కాల్ వచ్చింది. ఫ్లోరిడాకు చెందిన స్నేక్ ఎక్స్‌పర్ట్ లారెన్స్ వాన్ సెర్టిమా.. ఒక ఇన్‌లాండ్ టైపాన్ పామును తిరిగి దాని బోనులో పెట్టే ప్రయత్నం చేయగా అది ఆయన బొటనవేలిని కాటేసింది. ఆస్ట్రేలియాకు చెందిన ఇన్‌లాండ్ టైపాన్ అనేది అత్యంత విషపూరితమైన పాముల్లో ఒకటి. కాటు తర్వాత ఆయన పరిస్థితి వేగంగా విషమించింది. స్పృహ కోల్పోవడంతోపాటు కళ్ల నుంచి, చెవుల నుంచి, నోటి నుంచి రక్తస్రావం మొదలైంది. మయామిలోని వైద్యులు అందుబాటులో ఉన్న యాంటీవెనమ్‌తో చికిత్స ప్రారంభించారు. అయితే అది సరిపోలేదు. ఇన్‌లాండ్ టైపాన్ విషానికి ప్రత్యేకంగా ఉపయోగించే యాంటీవెనమ్ అవసరమైంది. ఆ మందు అప్పట్లో న్యూయార్క్, శాన్‌డియాగోలోని జంతుప్రదర్శనశాలల్లో మాత్రమే లభ్యమవుతోంది. 9/11 దాడులతో న్యూయార్క్ పూర్తిగా కల్లోలంలో ఉండటంతో.. వైద్య బృందం దృష్టి శాన్‌డియాగోపై పడింది. వాన్ సెర్టిమా పరిస్థితి మరింత విషమించడంతో వైద్య, అగ్నిమాపక అధికారులు విమాన ప్రయాణానికి ప్రత్యేక అనుమతి కోరారు. గంటలపాటు చర్చల అనంతరం ఫీూూ అనుమతించింది. 2001 సెప్టెంబర్ 12న శాన్‌డియాగో నుంచి ఒక చిన్న లియర్‌జెట్ బయలుదేరింది. విమానం అమెరికా మీదుగా ప్రయాణిస్తుండగా రెండు ఫైటర్ జెట్లు దానికి ఎస్కార్ట్‌గా వెళ్లాయి. శాన్‌డియాగో నుంచి తెచ్చిన అదనపు యాంటీవెనమ్ మయామికి చేరిన తర్వాత వైద్యులు వెంటనే వాన్ సెర్టిమాకు అందించారు. చికిత్సకు స్పందించిన ఆయన చివరకు ప్రాణాలతో బయటపడ్డారు. రెండు రోజుల తర్వాత టీవీ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. పాముదేం తప్పు లేదు..తన నిర్లక్ష్యమే కారణమంటూ ఓ స్టేట్‌మెంట్ ఇచ్చారాయన.

### అమెరికా చరిత్రలో చీకటి రోజు

సెప్టెంబర్ 9, 2001.. 19 మంది ఆల్‌ఖైదా ఉగ్రవాదులు నాలుగు వాణిజ్య విమానాలను హైజాక్ చేశారు. రెండు విమానాలను న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ ట్విన్ టవర్స్‌ను ఢీకొట్టించారు. మూడో విమానాన్ని వాషింగ్టన్ సమీపంలోని పెంటగాన్‌పైకి దించారు. నాలుగో విమానం ఫ్లైట్ 93ను ప్రయాణికులు తిరగబడటంతో పెన్సిల్వేనియాలోని ఖాళీ ప్రదేశంలో కూల్చివేశారు. ఉదయం 8.46 గంటలకు అమెరికన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 11 ఉత్తర టవర్‌ను ఢీకొట్టింది. 9.03 గంటలకు యునైటెడ్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 175 దక్షిణ టవర్‌ను ఢీకొట్టింది. 9.37 గంటలకు అమెరికన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 77 పెంటగాన్‌ను ఢీకొట్టింది. 10.03 గంటలకు ఫ్లైట్ 93 పెన్సిల్వేనియాలో కూలిపోయింది. కొద్దిసేపటికే ట్విన్ టవర్స్ రెండూ కుప్పకూలాయి.

### దాదాపు 3 వేల మంది బలి..

9/11 దాడుల్లో 2,977 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో న్యూయార్క్‌లో 2,753 మంది, పెంటగాన్‌లో 184 మంది, ఫ్లైట్ 93లో 40 మంది ఉన్నారు. 90కుపైగా దేశాలకు చెందిన ప్రజలు బాధితుల్లో ఉన్నారు. ఈ దాడులకు బాధ్యులు ఆల్‌ఖైదాకు చెందిన 19 మంది హైజాకర్లు. వారంతా ఆల్‌ఖైదా శిక్షణ పొందినవారేనని ఎఫ్‌బీఐ దర్యాప్తులో తేలింది. ఈ దాడుల వెనుక ఆల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ ఉన్నట్లు దర్యాప్తు నిర్ధారించింది. బిన్ లాడెన్ 2011 మే 2న పాకిస్థాన్‌లోని అబ్బొట్టాబాద్‌లో అమెరికా ప్రత్యేక దళాల ఆపరేషన్‌లో హతమయ్యాడు.

# నీటి కొరతతో సౌదీ అరేబియా ఏం చేసిందో తెలుసా?



ఎటు చూసినా ఎడారి.. మండే ఎండలు.. ఏడాదికి 100 మిల్లీమీటర్ల కంటే తక్కువ వర్షపాతం.. శాశ్వత నదులు కూడా లేవు. అయినా సౌదీ అరేబియాలో 3.7 కోట్లకుపైగా జనాభా రోజువారీ అవసరాలకు నీటిని పొందుతోంది. మరి చుక్క నీటి కోసం కూడా ప్రకృతిపై ఆధారపడలేని ఈ దేశం.. కోట్లాది మందికి నీటిని ఎలా అందిస్తోంది? ఎడారి మధ్యలో ఇంత భారీ జలవ్యవస్థను ఎలా నిర్మించింది? సౌదీ అరేబియాలోని తీర ప్రాంతాల్లో భారీ డీశాలినేషన్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. సముద్రం నుంచి నీటిని తీసుకొచ్చి, అందులోని ఉప్పు, మలినాలను తొలగించి మంచినీటిగా మారుస్తారు. అనంతరం ఈ నీటిని భారీ పైప్‌లైన్ల ద్వారా వందల కిలోమీటర్ల దూరంలోని నగరాలు, జనావాసాలకు తరలిస్తారు. అంటే.. సహజంగా ప్రవహించే నదులు లేకపోయినా, విస్తారమైన ప్రాంతాలకు నీటిని చేరవేసే ఓ 'కృత్రిమ నదీ వ్యవస్థ'ను నిర్మించుకున్నట్టే. మరి సముద్రపు ఉప్పునీరు అసలు తాగునీటిగా ఎలా మారుతుంది? ఎడారి, కొండలు, రాళ్లను దాటుకుంటూ ఈ నీరు వందల కిలోమీటర్లు ఎలా ప్రయాణిస్తుంది? ఇందుకోసం సౌదీ నిర్మించిన భారీ పైప్‌లైన్లు, అత్యాధునిక శుద్ధి వ్యవస్థ ఎలా పనిచేస్తాయన్నది ఆసక్తికరం.

### భారీ పైప్‌లైన్ల నిర్మాణం

ఈ నీటి రవాణాకు ఉపయోగించే పైప్‌లైన్లు సాధారణమైనవి కావు. ఎడారి వేడి, ఇసుక తుపాన్లు, నేలలోని ఒత్తిడిని తట్టుకునేలా హై-స్ట్రెంగ్త్ కార్బన్ స్టీల్‌తో వీటిని తయారు చేస్తారు. దాదాపు 1.8 మీటర్ల వ్యాసంతో ఉండే భారీ పైపులను 12 నుంచి 18 మీటర్ల పొడవైన సెక్షన్లుగా తయారు చేసి, ప్రత్యేక ట్రక్కుల్లో ఎడారి ప్రాంతాలకు తరలిస్తారు. పైపులకు తుప్పు పట్టకుండా ప్రత్యేక కోటింగ్ వేసి, అల్ట్రాసోనిక్ పరీక్షలు నిర్వహించిన తర్వాతే వినియోగిస్తారు.

### ఇసుక.. రాళ్లు.. కొండలు దాటుతూ

తీర ప్రాంతం నుంచి అంతర్భాగాలకు పైప్‌లైన్ వేయడం మరో భారీ సవాలు. ముందుగా ఉూా, ఆధునిక సర్వే పరికరాలతో మార్గాన్ని నిర్ణయిస్తారు. కదిలే ఇసుక దిబ్బలు, అస్థిరమైన భూభాగాలను వీలైనంత వరకు తప్పించుకుంటారు. రాళ్లు, కొండలు ఎదురైతే నియంత్రిత పేలుళ్లతో వాటిని తొలగించి లోతైన కాలువలు తవ్వుతారు. అందులో పైపులను అమర్చి.. ఒక్కో సెక్షన్‌ను మరొకదానితో అనుసంధానిస్తూ వేల కిలోమీటర్ల నెట్‌వర్క్‌ను నిర్మించారు.

### అసలు నీరు ఎక్కడి నుంచి?

ఇదంతా ఒక ఎత్తయితే.. అసలు నీటి వనరు సముద్రమే. తీరానికి వందల మీటర్ల దూరంలో భారీ ఇన్‌టేక్ పైపులను ఏర్పాటు చేసి సముద్రపు నీటిని ప్లాంట్లలోకి తీసుకొస్తారు. కొన్ని పైపులు రోజుకు కోట్ల లీటర్ల నీటిని తరలించే సామర్థ్యం కలిగి ఉంటాయి. చేపలు, పీతలు, జెల్లీ ఫిష్ వంటి సముద్ర జీవులు లోపలికి రాకుండా ప్రత్యేక స్క్రీన్లను ఏర్పాటు చేస్తారు.

### ఉప్పునీరు.. మంచినీరుగా ఎలా?

మొదట సముద్రపు నీటిని ఇసుక ఫిల్టర్ల ద్వారా శుద్ధి చేస్తారు. ఫెరిక్ క్లోరైడ్, సోడియం హైపోక్లోరైట్ వంటి రసాయనాలతో మలినాలను ఒకచోట చేర్చి తొలగిస్తారు. ఆ తర్వాత 1--5 మైక్రాన్ల పరిమాణంలో ఉన్న సూక్ష్మ కణాలను కూడా పట్టుకునే కార్ట్రిడ్జ్ ఫిల్టర్ల ద్వారా నీటిని పంపిస్తారు. అసలు కీలక ప్రక్రియ రివర్స్ ఆస్మాసిస్ . దాదాపు 60 బార్ ఒత్తిడితో సముద్రపు నీటిని ప్రత్యేక మెంబ్రేన్‌ల గుండా పంపుతారు. నీటి అణువులు మాత్రమే మెంబ్రేన్‌ను దాటుతుండగా.. ఉప్పు, ఇతర మలినాలు వెనుకే మిగిలిపోతాయి. అవసరమైతే మరోసారి =ూ ప్రక్రియ నిర్వహించి మరింత శుద్ధి చేస్తారు.

### శుద్ధి చేశాక మళ్లీ ఖనిజాలే!

అయితే పూర్తిగా శుద్ధి చేసిన నీటిలో సహజంగా ఉండే కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు చాలా తక్కువగా ఉంటాయి. దీంతో నీటికి అవసరమైన ఖనిజాలను మళ్లీ కలుపుతారు. పీహెచ్ స్థాయిని కూడా సరిచేసి.. తాగేందుకు అనువుగా మారుస్తారు.

### ఖర్చు భారీ.. అవసరం తప్పనిసరి

ఇంత భారీ నీటి వ్యవస్థను నిర్మించడం అంత చౌక కాదు. ఒక్క కిలోమీటర్ పైప్‌లైన్ నిర్మాణానికే మిలియన్ల డాలర్లు ఖర్చవుతాయి. భారీ డీశాలినేషన్ ప్లాంట్లకు వందల మిలియన్ల డాలర్ల పెట్టుబడులు అవసరం. నీటి ఉత్పత్తి ఖర్చు కూడా సాంకేతికత, విద్యుత్ ధరలు, ప్లాంట్ సామర్థ్యాన్ని బట్టి గణనీయంగా ఉంటుంది. అయినా సౌదీకి మరో మార్గం పెద్దగా లేదు. నదులు లేని దేశం.. తక్కువ వర్షపాతం.. విస్తారమైన ఎడారి. అందుకే సముద్రాన్నే నీటి వనరుగా మార్చుకుని.. వందల కిలోమీటర్ల పైప్‌లైన్లతో ఆ నీటిని ఎడారి మధ్యనున్న నగరాలకు చేరుస్తోంది. సహజంగా లేని నదులకు బదులుగా ఇంజినీరింగ్‌తో కృత్రిమ జలధారను సృష్టించుకుంది.

# ట్రంప్ వార్నింగ్.. ఇరాన్‌కు కటీఫ్ చెప్పాల్సిందేనా?

ఇరాన్‌పై అమెరికా ఆంక్షల ఉచ్చు మరింత బిగుస్తోంది. ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలు కొనసాగించే దేశాలు వెంటనే వాటిని తగ్గించుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఇరాన్‌ను ఆర్థికంగా ఒంటరిని చేసి.. చివరకు అమెరికాతో చర్చలు, ఒప్పందానికి దిగేలా ఒత్తిడి చేయడమే వాషింగ్టన్ వ్యూహంగా కనిపిస్తోంది. అయితే ఈ హెచ్చరికలకు ఇరాన్ ప్రధాన భాగస్వాములైన చైనా, రష్యా ఎంతవరకు తలొగ్గుతాయన్నది ఇప్పుడు కీలకంగా మారింది. అదే సమయంలో ఈ పరిణామం భారత్‌కు మాత్రం కొత్త చిక్కును తెచ్చిపెట్టింది. ఒకవైపు అమెరికాతో వేగంగా బలపడుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యం.. మరోవైపు ఇరాన్‌తో భారత్‌కు ఉన్న చారిత్రక, వాణిజ్య, వ్యూహాత్మక బంధం. ఈ రెండింటినీ సమతుల్యం చేయడం ఢిల్లీకి సవాల్‌గా మారింది. ముఖ్యంగా ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలు కొనసాగించే దేశాలపై సెకండరీ ఆంక్షలు విధించే అవకాశం ఉందన్న హెచ్చరిక నేపథ్యంలో.. భారత్ ఎంతవరకు అమెరికా ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుంటుందన్నదే ఆసక్తికరంగా మారింది. అయితే ఇది భారత్‌కు పూర్తిగా కొత్త పరిస్థితి కాదు.

### రష్యా విషయంలో వెనక్కి తగ్గని ఢిల్లీ

ఉక్రెయిన్ సంక్షోభం తర్వాత రష్యాపై అమెరికా, పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించినప్పటికీ.. భారత్ మాస్కోతో సంబంధాలను పూర్తిగా తెంచుకోలేదు. ముఖ్యంగా దేశీయ ఇంధన అవసరాలను దృష్టిలో పెట్టుకుని రష్యా నుంచి భారీగా క్రూడ్ కొనుగోళ్లను కొనసాగించింది. 2026 జూన్‌లో రష్యా చమురు భారత్ మొత్తం క్రూడ్ దిగుమతుల్లో సగానికి పైగా వాటా సాధించినట్లు రాయిటర్స్ డేటా పేర్కొంది. అంటే అమెరికా ఒత్తిడి ఉన్నప్పటికీ జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ కొనసాగించింది. అయితే ఇరాన్ విషయంలో సమీకరణాలు కొంత భిన్నంగా ఉన్నాయి.

### ఇప్పటికే భారీగా తగ్గిన వాణిజ్యం

భారత్--ఇరాన్ ద్వైపాక్షిక వాణిజ్యం గతంతో పోలిస్తే భారీగా క్షీణించింది. 2018--19లో దాదాపు 17 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యం.. 2025--26లో సుమారు 1.6 బిలియన్ డాలర్లకు పడిపోయింది. భారత్ ప్రధానంగా ఇరాన్‌కు బియ్యం, టీ, ఔషధాలు తదితర వస్తువులను ఎగుమతి చేస్తోంది. అమెరికా ఆంక్షలు మరింత కఠినతరం కావడం, యూఏఈ వంటి మార్గాల ద్వారా చెల్లింపులు, రీ-ఎగుమతులపై ఆంక్షల ప్రభావం పెరగడం భారత ఎగుమతిదారులకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంది. ముఖ్యంగా బాస్మతి, టీ, ఫార్మా రంగాలపై ప్రభావం పడొచ్చు. అయితే ఇరాన్‌తో వాణిజ్యం ఇప్పటికే పరిమిత స్థాయికి చేరినందున.. భారత్ మొత్తంగా ఎదుర్కొనే ఆర్థిక దెబ్బ కంటే, కొన్ని రంగాల్లోని ఎగుమతిదారులపై ప్రభావమే ఎక్కువగా ఉండొచ్చు.




### చమురు కంటే పెద్ద ముప్పు.. హర్ముజ్

భారత్‌కు ఇరాన్ విషయంలో అసలు ఆందోళన కేవలం ఆ దేశం నుంచి ఎంత చమురు కొనుగోలు చేస్తున్నామన్నది కాదు.. హర్ముజ్ జలసంధి. ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన ఈ మార్గంలో ఉద్రిక్తత పెరిగితే అంతర్జాతీయ చమురు ధరలు ఒక్కసారిగా ఎగిసే అవకాశం ఉంది. చమురు దిగుమతులపై అధికంగా ఆధారపడే భారత్‌లో దీనివల్ల దిగుమతి బిల్లు పెరగడంతో పాటు రూపాయి, ద్రవ్యోల్బణంపై ఒత్తిడి పెరగొచ్చు. అయితే తాజా అమెరికా ఆంక్షల ప్రకటన తర్వాత వెంటనే చమురు ధరలు పెరగలేదు. ఆంక్షలు ఇరాన్‌పై ఒత్తిడిని పెంచి, చివరకు దౌత్యపరమైన పరిష్కారానికి దారితీయవచ్చన్న అంచనాలు కూడా మార్కెట్లలో కనిపించాయి. సోమవారం బ్రెంట్ క్రూడ్ ధర 2.35 శాతం తగ్గి 92.17 డాలర్ల వద్ద ముగిసింది.

### చాబహార్‌ను వదులుకోవడం అంత సులభమా?

ఇరాన్‌తో భారత్ సంబంధాల్లో చాబహార్ పోర్టు మరో కీలక అంశం. పాకిస్థాన్‌ను దాటకుండా అఫ్గానిస్థాన్, మధ్య ఆసియాకు చేరుకునే మార్గంగా ఇది భారత్‌కు వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగి ఉంది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో చాబహార్‌లో భారత కార్యకలాపాలు కొనసాగించడం సవాల్‌గా మారుతున్నప్పటికీ.. ఇరాన్‌తో పూర్తిగా సంబంధాలు తెంచుకుంటే ఈ కీలక కనెక్టివిటీ మార్గంపై భారత్ తన ప్రభావాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే ఇరాన్ భారత్‌కు కేవలం వాణిజ్య భాగస్వామి మాత్రమే కాదు.. పశ్చిమాసియాలో వ్యూహాత్మక భాగస్వామి కూడా.

### మరి మోదీ సర్కార్ ఏం చేస్తుంది?

ప్రస్తుతానికి భారత్‌పై అమెరికా నేరుగా ఆంక్షలు విధించలేదు. తాజా చర్యల్లో భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న నిర్ణయం కూడా కనిపించలేదు. దీంతో ఢిల్లీకి ఇంకా కొంత దౌత్యపరమైన వెసులుబాటు ఉంది. అమెరికాతో సంబంధాలను దెబ్బతీయకుండా.. అదే సమయంలో ఇరాన్‌తో అవసరమైన వ్యూహాత్మక ప్రయోజనాలను కాపాడుకోవడం భారత్ ముందున్న వాస్తవిక మార్గంగా కనిపిస్తోంది. రష్యా విషయంలో అనుసరించినట్టుగా జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూనే, ఆంక్షల పరిధిలోకి వెళ్లకుండా సంబంధాలను పరిమిత స్థాయిలో కొనసాగించే ప్రయత్నం చేయొచ్చు.

### కటీఫ్ కాదు.. కత్తిమీద సాము!

కాబట్టి ప్రస్తుత పరిస్థితుల్లో "ఇరాన్‌కు భారత్ కటీఫ్ చెబుతుంది" అనుకోవడం తొందరపాటు అంచనా. అదే సమయంలో అమెరికా హెచ్చరికలను పూర్తిగా విస్మరించి ఇరాన్‌తో యథావిధిగా ఆర్థిక సంబంధాలు కొనసాగించడం కూడా ఢిల్లీకి అంత సులభం కాదు. వాణిజ్యం ఇప్పటికే గణనీయంగా తగ్గిపోయింది. చమురు విషయంలో భారత్‌కు ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలున్నాయి. కానీ చాబహార్, మధ్య ఆసియా కనెక్టివిటీ, పశ్చిమాసియాలో వ్యూహాత్మక ప్రయోజనాలు, హర్ముజ్ భద్రత వంటి అంశాలను ఒక్కసారిగా పక్కన పెట్టడం సాధ్యం కాదు. అందుకే భారత్ ముందున్న మార్గం 'ఇరాన్‌కు కటీఫ్' కంటే.. 'అమెరికా ఆంక్షలకు చిక్కకుండా ఇరాన్‌తో అవసరమైన సంబంధాలను కొనసాగించడం' అయ్యే అవకాశమే ఎక్కువ. రష్యా విషయంలో అమెరికా ఒత్తిడిని తట్టుకుని జాతీయ ప్రయోజనాలను కాపాడుకున్న భారత్.. ఇప్పుడు ఇరాన్ విషయంలోనూ అదే వ్యూహాన్ని అనుసరిస్తుందా? లేక అమెరికాతో పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి మరింత ప్రాధాన్యం ఇస్తుందా? ఈ సమతుల్యమే మోదీ సర్కార్‌కు అసలు పరీక్ష.

## వినాయక పందిళ్లను సందర్శించిన విక్కుర్తి



శ్రీవార్త న్యూస్ :కోడూరు: కోడూరు మండలం లింగారెడ్డి పాలెం,జరుగువానిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక పందిళ్లను బుధవారం అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు విక్కుర్తి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వినాయక పందిళ్లను సందర్శించిన విక్కుర్తి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న విక్కృతి శ్రీనివాస్



అవనిగడ్డ సెప్టెంబర్ 23 శ్రీవార్త వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అవనిగడ్డ ప్రధాన సెంటర్ లో ఆంజనేయ స్వామి దేవాలయంలో మరియు అవనిగడ్డ పట్టణం లోని ఒకటోవ వార్డులో విక్కుర్తి వీర రాఘవయ్య వీధి నందు ఏర్పాటు చేసిన వినాయక మండపాలను అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు బుధవారం వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే అవనిగడ్డ మండలంలోని మోదుమూడి మరియు పులిగడ్డ గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు.ఆయా ప్రాంతాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు విక్కుర్తి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేస్తున్న యువనేత వికాస్ పార్టీ కార్యకర్తలు

వైసీపీ కార్యాలయం నందు ఘనంగా యువనేత సింహాద్రి వికాస్ పుట్టినరోజు వేడుకలు.




అవనిగడ్డ 23 సెప్టెంబర్ శ్రీ వార్త అవనిగడ్డ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు తనయులు యువనేత సింహాద్రి వికాస్ పుట్టినరోజు సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు వారి తనయులు యువనేత సింహాద్రి వికాస్ అనంతరం స్వీట్ పంచారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలోని ప్రజా ప్రతినిధులు మరియు వివిధ విభాగాల్లోని పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని సింహాద్రి వికాస్ ని శాలువాతో పూలమాలలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు,

## గుడిపాటి ఫౌండేషన్ ఆర్మీ జవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జనసేన నేత గుడిపాటి సీతారాం



విజయవాడ శ్రీ వార్త న్యూస్ గుడిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 45 సంవత్సరాలు సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడం ఆచార సాంప్రదాయ బద్ధంగా వస్తుందని గుడిపాటి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జనసేన పార్టీ విజయవాడ నాయకులు గుడిపాటి సీతారాం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వర ఆసుపత్రి వైద్యులు వెంకట్, సీఐ మజ్జి గురునాయుడు, గుడిపాటి దత్తు, ఫణి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ధైర్యంగా సేవలు అందించి మాతృ భూమి కోసం తన ప్రాణాలను అర్పించిన అమరవీరుని త్యాగాన్ని స్మరించుకుంటూ వారి తల్లికి గుడిపాటి ఫౌండేషన్ తరపున 20,000 మరియు స్థానికులు సహాయంతో మరికొంత ఆర్థిక సహాయం కలిపి మొత్తం 50,000 రూపాయలు అందించినట్లు పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమం ఉద్దేశించి గుడిపాటి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జనసేన పార్టీ విజయవాడ నాయకులు గుడిపాటి సీతారాం మీడియాతో మాట్లాడారు. దేశ రక్షణ కోసం ధైర్యంగా తన ప్రాణాలను నిస్వార్థంగా అర్పించిన అమరవీరుని గోవింద్ సేవలు అందరు స్మరించుకోవాలన్నారు. దేశ రక్షణ శాఖలో పని చేయడం అంటే నిస్వార్థంగా తన కుటుంబ సభ్యుల్ని కూడా వదిలి ఊరు కాని ఊరు వెళ్లి నెలలు తరబడి దేశ రక్షణలో చావాలనిపించడం నిజంగా కొనియాడ దగ్గ విషయమని అన్నారు.

## స్వర్ణాంధ్ర-2047 లక్ష్యానికి కృష్ణా జిల్లా రోడ్ మ్యాప్ శాఖల వారీగా వర్క్ షాప్ నిర్వహించిన కలెక్టర్ బాలాజీ



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ స్వర్ణ ఆంధ్రప్రదేశ్-2047 లక్ష్యాలకు అనుగుణంగా కృష్ణా జిల్లా సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించేందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో వర్క్ షాప్ నిర్వహించారు.వైజాగ్ ఎకనామిక్ జోన్ తిరుపతి ఎకనామిక్ జోన్ అమరావతి ఎకనామిక్ జోన్ పరిధిలో జిల్లాలను అనుసంధానం చేస్తూ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈ వర్క్ షాప్ నిర్వహించారు.రెండు రోజులు క్షేత్ర పరిశీలన: సెప్టెంబర్ 21, 22 తేదీల్లో్రాఘజ సంస్థ కన్సల్టెంట్లు స్వస్తిక్ త్యాగి, ఎ.సాయి సిరిప్రియ జిల్లాలో పర్యటించారు. మచిలీపట్నం పోర్టు, ఫిషింగ్ హార్బర్, మల్లవల్లి పారిశ్రామిక వాడ, ఇమిటేషన్ జ్యువెలరీ



యూనిట్లను సందర్శించి సమాచారం సేకరించారు.మంగళవారం జరిగిన వర్క్ షాప్ లో వ్యవసాయం, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, పరిశ్రమలు, శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న వనరులు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల అవకాశాలు, భవిష్యత్ అవసరాలపై విస్తృతంగా చర్చించారు.వివిధ శాఖల నుంచి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని, స్వర్ణాంధ్ర-2047 లక్ష్యానికి అనుగుణంగా అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధికి శాఖల సమన్వయం కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.వర్క్ షాప్ లో , జిల్లా ఉద్యానవన, పశుసంవర్ధక, ప్రణాళికా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లవారుజాము నుంచి ఎడతెరిపిలేని వర్షం.. రైతుల కళ్లల్లో ఆనందం.

జలమయమైన ప్రధాన రహదారులు..

వెలవెలబోయిన వ్యాపార సంస్థలు.!

చిరు వ్యాపారులకు వాయుగుండం దెబ్బ..!

విద్యాసంస్థలకు సెలవు.



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ వాయుగుండం ప్రభావంతో బందరు నగరం ముసురు దుప్పటి కప్పుకున్నట్లయింది. బుధవారం తెల్లవారుజాము నుంచే ఆకాశం మేఘావృతమై ఎడతెరిపి లేకుండా చిరుజల్లులు, ముసురు వర్షం కురుస్తుండటంతో నగర జీవనం మందగించింది. ఉదయం నుంచి వర్షం కొనసాగడంతో ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సెప్టెంబర్ నెలలోనూ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక పంటల సాగుపై ఆందోళన చెందిన రైతులకు ఈ వర్షాలు ఊరటనిస్తున్నాయి. పొలాల్లో తేమ పెరగడంతో వర్షాధార పంటలకు ప్రయోజనం చేకూరుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితులతో నీటి కోసం ఎదురుచూస్తున్న పంటలకు ఈ వర్షం ఎంతో ఉపయుక్తంగా మారింది. చెరువులు, కాలువలు, సాగునీటి వనరుల్లో నీటి లభ్యత పెరిగే అవకాశం ఉండటంతో రైతుల కళ్లల్లో ఆనందం కనిపిస్తోంది.అయితే వర్షం ఒకవైపు రైతులకు వరంగా మారగా, మరోవైపు నగర ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెట్టింది. తెల్లవారుజాము నుంచే వర్షం కురుస్తుండటంతో సాధారణ జనజీవనం స్తంభించింది. పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించడంతో విద్యార్థులు ఇళ్లకే పరిమితమయ్యారు. అత్యవసర పనులు ఉన్నవారు తప్ప మిగిలిన వారు బయటకు రావడానికి వెనుకంజ వేశారు.వాయుగుండం ప్రభావంతో వ్యాపార సంస్థలు వెలవెలబోయాయి. కరెంటు సరఫరాకి కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. సాధారణ రోజుల్లో రద్దీగా ఉండే మార్కెట్లు, ప్రధాన వాణిజ్య కూడళ్లు నిర్మానుష్యంగా కనిపించాయి. వర్షం కారణంగా కొనుగోలుదారులు బయటకు రాకపోవడంతో వ్యాపారాలు మందగించాయి. ముఖ్యంగా తోపుడు బండ్లు, బడ్డీలు, పండ్లు, కూరగాయలు, చిరుతిళ్ల విక్రయాలపై ఆధారపడే చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారీ ఆదాయంపైనే ఆధారపడే కుటుంబాలకు వర్షం కారణంగా ఉపాధి దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది.వర్షం కారణంగా కూరగాయల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. వర్షాలు మరింత కొనసాగితే సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. మరోవైపు వర్షపు నీరు ప్రధాన రహదారులపై నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనదారులు, పాదా, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నగరంలోని కొన్ని లోతట్టు ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు పొంగిపొర్లే పరిస్థితి ఏర్పడింది. వర్షపు నీరు సక్రమంగా బయటకు వెళ్లేందుకు పారిశుద్ధ్య సిబ్బంది చర్యలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడింది. కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయిన ప్రాంతాల్లో నీటి పారుదల మందగించే అవకాశం ఉండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వాయుగుండం ప్రభావంతో సముద్రంలో అలల ఉధృతి పెరిగే అవకాశం ఉండటంతో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. తుఫాను తీరం విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో దాటే అవకాశం ఉందన్న సమాచారం ఉన్నప్పటికీ, వాయుగుండం దిశలో మార్పులు చోటుచేసుకుంటే పరిస్థితి ఎలా ఉంటుందనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. దీంతో అధికారులు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నారు.వర్షం వల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతున్నప్పటికీ, కోతకు సిద్ధంగా ఉన్న పంటలకు మాత్రం అధిక వర్షపాతం నష్టం కలిగించే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కోత దశకు చేరిన పంటలను వర్షపు నీరు ముంచితే దిగుబడిపై ప్రభావం పడే ప్రమాదం ఉంది. పంట పొలాల్లో నీరు నిలిచిపోకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.మొత్తం మీద వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షం బందరు నగర ప్రజలకు ఒకవైపు ఉపశమనాన్ని, మరోవైపు ఇబ్బందులను కలిగిస్తోంది. వర్షం కోసం ఎదురుచూసిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తుండగా, వ్యాపారులు, చిరు వ్యాపారులు మాత్రం ఆదాయం కోల్పోయి ఆందోళన చెందుతున్నారు. నగరంలో పారిశు ద్ధ్యం, రహదారులపై నీటి నిల్వ, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. నగరపాలక సంస్థ అధికారులు ఎక్కడికక్కడ మురుగునీరు నిలవ లేకుండా చర్యలు తీసుకోవాలి. దోమల వ్యాప్తి వృద్ధి చెందకుండా కట్టడి చేయాలి.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

కంట్రోల్ రూమ్ నిర్వహణను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలి

వర్షపాత వివరాలను ప్రతి గంటకూ నమోదు చేసి సంబంధిత అధికారులకు, మీడియాకు అందించాలిలి

లోతట్టు ప్రాంతాలు, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

అత్యవసర సమాచారాన్ని కంట్రోల్ రూమ్ 9154970454 కి అందించాలి.. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ






విజయవాడ శ్రీ వార్త న్యూస్ భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందేలా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును పరిశీలించి, వర్షాల పరిస్థితి, ప్రజల నుంచి ఇప్పటివరకు అందిన ఫిర్యాదులు, వాటిపై అధికారులు తీసుకున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల స్వీకరణ, నమోదు, సంబంధిత శాఖలకు సమాచారం చేరవేయడం, వాటిపై తీసుకున్న చర్యలను పర్యవేక్షించడం వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులకు వెంటనే చేరవేసి, సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ నుంచి వైర్లెస్ సెట్ ద్వారా డివిజనల్ స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి, జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి స్థాయిలో అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. జిల్లాలో నమోదవుతున్న వర్షపాత వివరాలను ప్రతి రెండు గంటలకు ఒకసారి క్రమం తప్పకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో నమోదైన వర్షపాత వివరాలను సంబంధిత అధికారులకు, మీడియా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. వర్షపాతానికి సంబంధించిన సమాచారంలో ఎలాంటి ఆలస్యం లేకుండా కంట్రోల్ రూమ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీటి ప్రవాహం, రహదారుల పరిస్థితి, ప్రజల రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రజలకు తక్షణ సహాయం అందేలా అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాల పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించే సిబ్బంది 24 గంటలూ అప్రమత్తంగా ఉండి,ప్రజల నుంచి అందే సమాచారం, ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తక్షణమే తీసుకెళ్లాలని సూచించారు.ప్రజలకు అవసరమైన సహాయం, సమాచారం సకాలంలో అందేలా కంట్రోల్ రూమ్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## వాయుగుండం ప్రభావం..! మంగినపూడి విజయ గణపతి దర్శనం తాత్కాలికంగా నిలిపివేత.

మంగినపూడి బీచ్‌కు భక్తులు ఎవ్వరూ రావద్దు.

వాతావరణం అనుకూలించిన తర్వాతే

తదుపరి కార్యక్రమాల ప్రకటన.



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ వాయుగుండం ప్రభావంతో వాతావరణ పరిస్థితులు అననుకూలంగా మారిన నేపథ్యంలో మంగినపూడి సాగర తీరంలో కొలువుదీరిన 63 అడుగుల విజయ గణపతి దర్శనాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సాగర తీర మహాగణపతి ఉత్సవ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు.వాతావరణ పరిస్థితులు చక్కబడే వరకు భక్తులు ఎవరూ విజయ గణపతి దర్శనానికి మంగినపూడి రావద్దని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా సొంత వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నందున ప్రతి ఒక్కరూ పరిస్థితిని అర్థం చేసుకుని తమ ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని కోరారు.బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితి కాని పక్షంలో ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, సముద్ర తీర ప్రాంతాలు, వాగులు, కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాల వైపు వెళ్లవద్దని కోరారు.భారీ వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, చెట్లు,



బలహీనమైన నిర్మాణాల సమీపంలో ఉండకూడదని సూచించారు.ఈదురుగాలులు వీస్తున్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో సంచరించకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని తెలిపారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వర్షపు నీటితో రహదారులు జలమయమయ్యే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప వాహనాలతో బయటకు రావద్దని నిర్వాహకులు కోరారు. ఇప్పటికే మంగినపూడి వైపు దర్శనార్థం బయలుదేరిన భక్తులు కూడా పరిస్థితులను గమనించి ప్రయాణాన్ని నిలిపివేసుకోవాలని సూచించారు.దర్శనాలను తిరిగి ప్రారంభించే తేదీ, సమయాన్ని వాతావరణ పరిస్థితులను పరిశీలించిన అనంతరం అధికారులతో సమన్వయం చేసుకుని ప్రకటిస్తామని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. దర్శనాలు ప్రారంభమైన తరువాతే సాంస్కృతిక కార్యక్రమాలను కూడా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.మంగినపూడి విజయ గణపతి దర్శనానికి భక్తులు రావద్దన్న సమాచారాన్ని అన్ని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని మీడియా ప్రతినిధులు, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులను నిర్వాహకులు కోరారు.వాతావరణ పరిస్థితులు పూర్తిగా అనుకూలించే వరకు ప్రజలు అత్యవసర ప్రయాణాలను మాత్రమే చేపట్టాలని, అధికారుల సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశామని, పరిస్థితులు చక్కబడిన వెంటనే తదుపరి కార్యక్రమాలపై సమాచారం అందిస్తామని సాగర తీర మహాగణపతి ఉత్సవ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు.ప్రజలందరూ సహకరించి వాయుగుండం ప్రభావం తగ్గే వరకు సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని నిర్వాహకులు కోరారు.

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001